
ఈనాడు
చిత్తూరు

గురువారం 24 ఆగస్టు 2017 | 16 పేజీలు

పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలని చంద్రబాబు ప్రభుత్వం 'ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకా'న్ని తీసుకొచ్చింది. వేల సంఖ్యలో ఇళ్లు మంజూరు చేయగా.. వందల సంఖ్యలో అయినా పునాదులు పడలేదు. వెరసి ఈ విషయంలో జిల్లాకు 8వ స్థానం దక్కింది. బుధవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇది చర్చకు వచ్చింది. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, పనిచేయని సిబ్బందిపై వేటు వేయాలని పై అధికారులు కటువుగా హెచ్చరించడం జిల్లా యంత్రాంగంలోని అలసత్వానికి అద్దం పడుతోంది.

బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా ప్రకటించేందుకు మోదీ ప్రభుత్వం సంకల్పించింది. దీనికోసం గ్రామాల్లో మరుగుదొడ్లను నిర్మించేందుకు 'స్వచ్ఛభారత్ మిషన్' ద్వారా రూ.కోట్ల నిధులు విడుదల చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమూ దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర పేరిట ప్రోత్సహిస్తోంది. అయితే, మరుగుదొడ్ల నిర్మాణం జిల్లాలో మరీ మందకొడిగా సాగుతోంది. తాజా పరిశీలనలో రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచింది.



నీలి నీడలు.. స్వచ్ఛ బీటలు

- మరుగుదొడ్ల నిర్మాణంలో 12వ స్థానం
- గృహనిర్మాణంలో 8వ స్థానం
- కీలక పథకాల్లో అట్టడుగున జిల్లా
- సత్ఫలితాలివ్వని అధికారుల ప్రణాళికలు
- రంగంలోకి దిగిన కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న

చిత్తూరు

జిల్లాలోని 120 గ్రామపంచాయతీలను 'బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) పంచాయతీలు'గా ప్రభుత్వం ప్రకటించింది. ఇదే తరహాలో జిల్లా మొత్తాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించాలంటే మరో 3లక్షలకు పైగా మరుగుదొడ్లు నిర్మించాలి. ప్రస్తుతం ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా శాఖల తరపున వీటి నిర్మాణం జరుగుతోంది. స్వచ్ఛభారత్ మిషన్ కింద అర్హులైన ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి మంజూరు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో 85వేల మరుగుదొడ్లు నిర్మించగా.. 35వేలు నిర్మాణదశలో ఉన్నాయి. డ్వామా వారు 7,500 పూర్తి చేయగా, 9,894 వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 5లక్షల మరుగుదొడ్లు. డ్వామా విభాగానికి 19,500 అప్పగించగా మిగతావన్నీ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వారే చేపట్టారు. ఈ ఒక్క శాఖ శతవిధాలా ప్రయత్నం చేసినా లక్ష్యఛేదన సాధ్యం కావడం లేదు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, వారిని కార్యోన్ముఖుల్ని చేయడంలో వైఫల్యం కన్పిస్తోంది. బిల్లులు పెండింగ్‌లో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు విడుదల చేసి ప్రజలను ప్రోత్సహించాలి. ఇదంతా ఒక్క ఆర్‌డబ్ల్యూఎస్ శాఖతో సాధ్యం కావడం లేదు. వీరికి తోడుగా రెవెన్యూ, మండల ప్రజాపరిషత్, డ్వామా శాఖల సమన్వయం చేసుకోవాల్సి ఉన్నా. . అది లోపించింది. ఉన్నతాధికారులు దృష్టి సారించి క్షేత్రస్థాయి వివరాలు తెలుసుకోవడంలోనూ అంతరం కన్పిస్తోంది. ప్రతి మండల స్థాయి అధికారి ఒక్కో

... మిగతా 7లో

వధువు నచ్చేలా.. వరుడు మెచ్చేలా



తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వైద్య కళాశాల ఫ్రెషర్స్‌డేలో భాగంగా బుధవారం రాత్రి కళాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యాషన్ షోలో హొయలొలికిస్తున్న యువతీ యువకులు 16లో



నవ్యాంధ్ర సంక్షేమాన్ని కోరుతూ.. తిరుపతి శిల్పారామంలో బుధవారం నిర్వహించిన శతచండీ యాగంలో పాల్గొన్న భక్తులు 16లో



కాణిపాకానికి చవితి శోభ 11 లో

మీతో ఒప్పందం వద్దు..

ఒప్పంద పత్రాలను వెనక్కి ఇచ్చేందుకు తరలివచ్చిన స్కావెంజర్స్

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి స్కావెంజర్స్ కాలనీలో అనుకున్నంతా జరిగింది. నిన్న మొన్నటి వరకూ తమకు మంచి జీవన సౌకర్యాలు కల్పించండి అంటూ అధికారులను కోరిన స్కావెంజర్స్ కాలనీలోని 80 శాతం మంది మాటమార్చారు. బహుళ అంతస్తుల విధానంలో ఇళ్ల నిర్మాణానికి అంగీకరించి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన 97కుటుంబాలకు చెందిన వారిలో కొందరు బుధవారం తమ ఒప్పంద పత్రాలను తీసుకుని నగరపాలక కార్యాలయానికి చేరుకున్నారు. ఒప్పంద పత్రాలను వెనక్కు ఇచ్చి ఒప్పందం రద్దు చేసుకుంటామని కార్యాలయ మేనేజర్‌ను కలిసి వివరించారు. స్కావెంజర్స్ కాలనీ వాసులు వచ్చిన

... మిగతా 7లో

కూలీలపై సమ్మెట పోటు!



- సమ్మె బాటలో తపాలా ఉద్యోగులు
- ఓ వర్గం విరమణ.. మరో వర్గం ప్రారంభం
- నిలిచిన బిల్లులు, ఆగిన ఉత్తరాలు

చిత్తూరు - చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా జరిగిన గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్)ల సమ్మె ప్రభావం జిల్లాలో ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. తాజాగా జీడీఎస్‌లు సమ్మె విరమించినా.. కీలక ఉద్యోగులైన డిపార్టుమెంటల్ సిబ్బంది ఒకరోజు నిరసన బాట పట్టారు. విధుల్ని బహిష్కరించడంతో తపాలా శాఖతో ముడిపడిన అన్ని రకాల కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. జిల్లాలోని దాదాపు 1500 మంది గ్రామీణ డాక్ సేవక్‌లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు సమ్మె చేశారు. 23న సుమారు 300మందికి

... మిగతా 7లో



ట్రక్కు డివైడర్‌ను ఢీకొన్న దృశ్యం



కొత్తయిండ్లులో రోదిస్తున్న మృతుడి కుటుంబీకులు

పొట్టకూటికోసం వెళ్లి.. తిరిగిరానిలోకాలకు

❑ ఒంగోలులో రోడ్డు ప్రమాదం ❑ ఇద్దరు కుప్పంవాసులు దుర్మరణం

ఒంగోలు నేరవిభాగం, కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై వేగంగా దూసుకెళుతున్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దుర్ఘటన ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు బైపాస్ ఫ్లై ఓవర్‌పై రత్నం డైమండ్ టవర్స్ సమీపంలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. మృతులు కుప్పం మండలానికి చెందినవారు. నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఒంగోలు తాలూకా ఎస్.ఐ. శివబసవరాజు కథనం మేరకు.. కుప్పం మండలంలోని బాబునగర్ గ్రామానికి చెందిన ట్రక్కు యజమాని గోవింద రాజుల కృష్ణ(45), చందం పంచాయతీ కొత్తయిండ్లు గ్రామానికి చెందిన డ్రైవర్ సి.జి. కృష్ణమూర్తి ట్రక్కులో పూల లోడుతో మంగళవారం రాత్రి చిత్తూరు నుంచి విజయవాడ బయలుదేరారు. సరకును బుధవారం ఉదయం విజయవాడలో దించి స్వస్థలానికి పయనమయ్యారు. వీరి వాహనం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఒంగోలులో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ వద్ద ప్రమాదానికి గురైంది. డ్రైవరు నిద్రమత్తులో ఉండటంతో వీరి వాహనం అదుపుతప్పి కుడి వైపునకు దూసుకెళ్లి అంచుల్లో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొంది. సమాచారం తెలిసిన వెంటనే తాలూకా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గంగా వెంకటేశ్వర్లు, ఎస్.ఐ.శివబసవరాజు సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. వాహనం రిజిస్ట్రేషన్ సంఖ్య ఆధారంగా మృతులు చిత్తూరు జిల్లాకు చెందిన వారని, మృతదేహాల వద్ద లభించిన చరవాణిల ఆధారంగా మృతులను గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రిమ్స్ శవాగారానికి తరలించారు. ఎస్.ఐ శివబసవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





కృష్ణ, కృష్ణమూర్తి(పాతచిత్రం)

స్వస్థలంలో విషాదఛాయలు

కొత్తయిండ్లు గ్రామానికి చెందిన క్రిష్ణమూర్తి ఇంటర్మీడియట్ వరకు చదువుకుని బతుకుదెరువుకోసం ఆటో నడుపుతుంటాడు. ఓ వైపు ఆటో నడుపుకుంటూనే ఉదయం..సాయంత్రం వేళల్లో ప్రైవేటు పాఠశాల బస్సును నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల జరిగిన చౌకధరల దుకాణం డీలర్ల ముఖాముఖిలో పాల్గొని చందం చౌకధరల దుకాణం డీలరుగా ఎంపికయ్యాడు. చౌకధరల దుకాణం డీలరుగా ఒక నెల కార్డుదారులకు సరకులు అందించాడు. అతని మరణంతో స్వగ్రామం కొత్తయిండ్లులో విషాదచాయలు అలముకున్నాయి. కృష్ణమూర్తికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతనితోపాటు ప్రమాదంలో చనిపోయిన కృష్ణ బాబునగర్‌లో భార్యతో కలసి నివాసముంటున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ పథకాలను ఎస్సీ అభ్యర్థులకు వర్తింపచేయడంలో మండలాల వారీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. బుధవారం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గ్రామీణ జీవనోపాధుల వనరుల కేంద్రంలో అభ్యర్థుల ముఖాముఖి నిర్వహించి రికార్డులు తనిఖీ చేశారు. జిల్లాలో మొత్తం 750 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 20 మండలాల అభ్యర్థులను ఎంపిక చేయనున్నామని చెప్పారు. వీరికి రోజువారి వేతనం ఇవ్వనున్నామన్నారు. ఈ ఎంపికలు విద్యార్హత ఆధారంగా ఉండటంతో 20మండలాల నుంచి పెద్దసంఖ్యలో అభ్యర్థులు తరలివచ్చారు.



అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో దస్త్రాలు పరిశీలిస్తున్న ఈడీ కనకనరసారెడ్డి

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని ఐరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.3 లక్షల విలువ చేసే 11 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు వెస్ట్ సీఐ ఆదినారాయణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ముందస్తు సమాచారంతో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి పాటూరు సంతగేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న కారును అడ్డగించేందుకు ఐరాల పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ సురేష్ ప్రయత్నించాడు. కారు ఆపకుండా వెళ్లిపోయాడు. కానిస్టేబుల్ ఇచ్చిన సమాచారం మేరకు కారును వెంబడించి పూతలపట్టు మండలం బండపల్లె వద్ద పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. దుండగులు కారును వదిలి పారిపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, కారు

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

శ్రీకాళహస్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఏర్పేడు రైల్వేయార్డు సమీపంలో బుధవారం జరిగింది. శ్రీకాళహస్తి రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఏర్పేడు రైల్వేయార్డు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (40) మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి పరిశీలించారు. ముఖం, ఛాతిపై గాయాలను బట్టి రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అతని జేబులో ఉన్న గుర్తింపుకార్డును బట్టి ఆ వ్యక్తి సాయి కన్‌స్ట్రక్షన్స్‌లో పనిచేస్తున్నట్లు తెలుస్తోందని రైల్వే పోలీసులు చెప్పారు. సాయి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ తిరుపతికి చెందినదా లేక ఇతర ప్రాంతానికి చెందినదా ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం శ్రీకాళహస్తి వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రి శవాగారానికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుని సమాచారం తెలిసిన వారు శ్రీకాళహస్తి రైల్వే పోలీసుల చరవాణి సంఖ్య 94412 32074, 94929 34863 ఫోన్ చేసి వివరాలు తెలియజేయవలసిందిగా వారు కోరారు.



మృతుని జేబులో ఉన్న ఫొటో (దాచిన చిత్రం)

స్కేటింగ్‌లో చంద్రగణేష్ ప్రతిభ

❑ అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ❑ ఆర్థిక సహాయం చేయాలని వినతి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: మలేషియాలో నిర్వహించే అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలకు ఇంటర్నేషనల్ ఛాంపియన్ జి.చంద్రగణేష్ ఎంపికై ప్రతిభ సాధించాడని తిరుచానూరులోని శ్రీఎనార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగణేష్ తమ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడన్నారు. తిరుపతి గ్రామీణ మండలం, దామినేడు ఇందిరమ్మ కాలనీకి చెందిన చంద్రగణేష్ తండ్రి జి.దొరైమురుగన్ ఆటో నడుపుతుంటారని తెలిపారు. ఇంటర్నేషనల్ ఛాంపియన్‌గా పేరుగాంచిన చంద్రగణేష్ గత రెండేళ్లుగా పలు పోటీల్లో పాల్గొని 37 బంగారు పతకాలను సాధించాడన్నారు. ఈ నెల 14, 15వ తేదీల్లో గోవాలో జరిగిన 23వ ఛాంపియన్ ఆలిండియా రోలర్ రిలే స్కేటింగ్‌లో పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించాడని చెప్పారు. నవంబరు 3 నుంచి 8వరకు మలేషియాలో జరుగనున్న నాల్గవ అంతర్జాతీయ మలేషియా రోలర్ రిలే స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యాడని పేర్కొన్నారు. అయితే తండ్రి ఆటో డ్రైవర్ కావడంతో ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అవస్థలు పడుతున్నాడన్నారు. అతడికి తమ పాఠశాల తరఫున సాయం అందజేస్తామని.. పదో తరగతి వరకు ఉచిత విద్యను అందజేస్తామన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించాలని కోచ్ ప్రేమ్‌నాథ్, తండ్రి దొరైమురుగన్ కోరారు. సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ తేజస్వి, ఉపాధ్యాయురాలు నవిత తదితరులు పాల్గొన్నారు.



చంద్రగణేష్‌తో తండ్రి దొరైమురుగన్, కోచ్ ప్రేమ్‌నాథ్

ఒకరిపై ఒకరు కేసులు


నాగలాపురంలో భూముల వివాదం..

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం పోలీసుస్టేషన్‌లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. తెదేపా మండలాధ్యక్షుడు బాలాజీరెడ్డి, తహసీల్దారు రేణుక, విశ్రాంత సీఐ జయచంద్రరాజు ఈ కేసుల్లో చేరారు. మూడు ఎఫ్ఐఆర్‌ల్లోని వివరాలు ఇలా... నాగలాపురానికి చెందిన నారాయణశెట్టి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనకు సొంతమైన భూములను తెదేపా మండలాధ్యక్షుడు బాలాజీరెడ్డి తన పాసుపుస్తకంలో నమోదు చేయించుకున్నారని... బాలాజీరెడ్డితో పాటు పేర్లు తెలుపకుండా రెవెన్యూ సిబ్బందిపై ఒక కేసును నమోదు చేశారు. రెండో కేసులో శ్రీనివాసులుయాదవ్ ఫిర్యాదు మేరకు.. తాను కౌలుకు సాగు చేస్తున్న పార్వతమ్మ (మరణించారు) సొంతమైన భూములను బాబు అనే వ్యక్తి తప్పుడు పత్రాలతో బాలాజీరెడ్డికి విక్రయించగా.. ఆ భూములను తహసీల్దారు రేణుక ఆన్‌లైన్‌లో నమోదు చేశారని కేసు నమోదు చేశారు. ఈ కేసులో మొదటి నిందితునిగా బాబు, రెండో నిందితునిగా బాలాజీరెడ్డి, మూడో నిందితునిగా తహసీల్దారు రేణుకను చేర్చారు. మూడో ఎఫ్ఐఆర్‌లో కులం పేరుతో తమను దూషించడంతో పాటు తమ విధి నిర్వాహణకు ఆటంకం కలిగించారని వీఆర్ఏ కృష్ణన్ ఫిర్యాదు మేరకు విశ్రాంత సీఐ జయచంద్రరాజు, ద్వారకానగర్‌కు చెందిన శ్రీనివాసులుయాదవ్‌లపై కేసును నమోదు చేసినట్లు ఎస్సై మునస్వామి పేర్కొన్నారు.

ఆ హతుడు కర్ణాటక వాసి

బంధువులకు మృతదేహం అప్పగింత

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వెనుకన ఉన్న రోడ్డులో ఈనెల 21వ తేదీ రాత్రి హత్యకు గురైంది కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎస్సై గంగిరెడ్డి కథనం మేరకు.. పట్టణంలో హత్యకు గురైన గుర్తుతెలియని వ్యక్తి అని అన్ని పత్రికల్లో రావడంతో మదనపల్లెలోని మృతుడి బంధువులు గుర్తించి వారు సమాచారం అందించారు. దీంతో తాము కర్ణాటకలోని మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు మదనపల్లెకు వచ్చి మృతదేహాన్ని గుర్తుపట్టారన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల మేరకు కేఆర్‌పురానికి చెందిన కె.అశోక్‌కు (36)కు 16 సంవత్సరాల క్రితం బెంగళూరులోని ఇందిరానగర్ సమీపంలో గల మొట్టప్పాళ్యానికి చెందిన లక్ష్మితో వివాహమైంది. వారికి పదోతరగతి చదువుతున్న కుమారుడు శ్రీదర్శన్ (15) ఉన్నాడు. అశోక్‌కు కుటుంబ సభ్యులు ఆటో కొనివ్వగా రెండు నెలల క్రితం దాన్ని అమ్ముకుని మదనపల్లెకు వచ్చేశాడు. అప్పటి నుంచి బెంగళూరుకు రాలేదని వారు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ కేసులో అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని వివాహేతర సంబంధమే హత్యకు కారణంగా ప్రాథమిక విచారణలో తేలిందని ఆయన తెలిపారు. స్థానికులను విచారించినప్పుడు 21వ తేదీ రాత్రి ఆరుగురు వ్యక్తులు గొడవపడుతున్నట్లు గుర్తించామని అందులో ఓ మహిళకూడా ఉన్నట్లు వారు చెప్పారన్నారు. ఈ కోణంలో కూడా విచారణ చేస్తున్నామన్నారు. హత్య ప్రదేశానికి సమీపంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని కూడా గుర్తించామన్నారు. మొదట ఈ హత్య కేసులో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి హత్యకు సంబంధించిన వాడై ఉంటాడని భావించామన్నారు. అయితే అతని పాత్రలేనట్లు తేలిందన్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిగురించి పత్రికల్లో రావడంతో మదనపల్లెలోని బంధువులు గుర్తించి కడప జిల్లా రాయచోటికి చెందిన శ్రీనివాసులు (35)గా గుర్తించామన్నారు. ఇతనికి అనారోగ్యంగా ఉండటంతో అయిదు రోజుల క్రితం ఇంట్లో నుంచి వచ్చేసినట్లు తెలిసిందన్నారు. ఇతను హత్య జరిగిన ముందు రోజు నుంచి ఈ ప్రాంతంలో అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు తేలిందన్నారు. మద్యం అతిగా తాగడం వల్ల అపస్మారక స్థితిలోకి చేరినట్లు తెలిసిందన్నారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న శ్రీనివాసులును అతని బంధువులకు అప్పగించామని ఎస్సై తెలిపారు.



అశోక్ (పాతచిత్రం)

పట్టుగూళ్ల ధరలు

కనిష్టం	341.10
గరిష్టం	421.10
సగటు	388.60

టమోటా ధరలు

ఏ.గ్రేడ్	30.00-43.00
బి.గ్రేడ్	15.00-28.00

ప్రకాశం పంతులు ఆదర్శం కావాలి

స్వాభిమానం కోసం పనిచేయండి
సమాజానికి దారి చూపాల్సింది మనమే
జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న



టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళులు అర్పిస్తున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న, జేసీ పీఎస్ గిరీష, అధికారులు

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : స్వాతంత్ర్యం అంటే రాజకీయంగా మాత్రమే కాదని.. సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా ఆత్మాభిమానంతో జీవించడమని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న చెప్పారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను జిల్లా సచివాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా పాలనాధికారి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. స్వాభిమానంతో జీవించాలనే స్ఫూర్తిని రగిలించిన ప్రకాశం పంతులు అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్వాతంత్ర్యం రాజకీయంగా వచ్చినా.. ఆత్మాభిమానం, స్వాభిమానం కోసం వెతుక్కోవలసిన పరిస్థితి ఎర్పడిందన్నారు. పరదేశ వ్యామోహం, పర సంస్కృతి పట్ల మోజుతో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తక్కువగా చూస్తుండడం బాధ కలిగిస్తోందన్నారు. స్వాభిమానం లేకుండా చేసే ఏ కార్యక్రమం విజయవంతం కాదన్నారు. ఇటీవల రుయా ఆసుపత్రి పర్యటనలో అక్కడి గోడపై పిచ్చి వ్రాతలు చూస్తే ఇదేనా మన సంప్రదాయం అని బాధేసిందన్నారు. సమాజానికి మంచి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. అధికారులు ఆత్మాభిమానంతో విధులు నిర్వహించాలన్నారు. మనం కుర్చొనే కుర్చీ, పరిసరాలను ఎవరో వచ్చి శుభ్రం చేయాలనే భావన వదిలి మనమే శుభ్రం చేసుకోవాలనే స్వాభిమానం రావాలన్నారు. ఈ దిశగా అందరూ ఆలోచిస్తే ప్రభుత్వ కార్యక్రమాలు చక్కగా అమలవుతాయన్నారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన పీసీఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు మౌనిక, సోమశేఖర్, ఆయేష, సోమశేఖర్, ఇర్ఫాన్‌లకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జేసీ పీఎస్ గిరీష, జేసీ-2 చంద్రమౌళి, చిత్తూరు ఆర్డీవో కోదండరామిరెడ్డి, జిల్లా సచివలాయ ప్రాంగణంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గృహనిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ పథకాల కింద మంజూరుచేసిన గృహ నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి కాంతిలాల్ దండే ఆదేశించారు. స్థానిక జిల్లా సచివాలయంలో బుధవారం ఆయన గృహనిర్మాణశాఖ ఈఈలు, డీఈఈలు, ఏఈలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంతిలాల్ దండే మాట్లాడుతూ ప్రధానమంత్రి అందరికీ ఇళ్లు, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాల కింద మంజూరైన ఇళ్లను వారానికి 50 పూర్తి చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు ఇందులో ప్రగతి శూన్యమన్నారు. ఇకపై కనీసం నెలకు వందఇళ్లు పూర్తిచేసి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలన్నారు. బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఏఈలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ పీడీ ధనుంజయుడు పాల్గొన్నారు.

తిరుపతి చిన్నారికి ఎక్సలెన్స్ రికార్డ్ ఇన్ స్పోర్ట్స్ అవార్డు



చిన్నారిని అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఇటీవల కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో స్థానిక ద్వారకా నగర్‌లోని శ్రీ గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినికి అవార్డు లభించింది. అయిదో తరగతి చదువుతున్న హేమసాయి లాలాస ప్రతిభకు ఎక్సలెన్స్ రికార్డ్ ఇన్ స్పోర్ట్స్ అవార్డును అందజేశారని పాఠశాల డైరెక్టర్ ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లాలాస చిన్ననాటినుంచి కరాటే, నృత్యం, వివిధ క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. కేంద్ర మంత్రులు సహా పలువురు ప్రముఖుల ప్రశంసలను అందుకున్నారని చెప్పారు. ఆమెలోని ప్రతిభను గుర్తించిన సంస్థ ప్రతినిధులు ఈ అవార్డును అందజేశారన్నారు. ముమ్ముందు పలు క్రీడలు.. తదితర రంగాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి మరిన్ని అవార్డులు, ప్రశంసలను అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

తిరుపతి



మట్టి విగ్రహా లతో ర్యాలీలో పాల్గొన్న గీతం విద్యార్థులు



సెవెన్‌హిల్స్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు



మట్టి విగ్రహాలతో శ్రీవారి పాఠశాల చిన్నారులు

మంచిమాట



☛ 'భారతీయుడు నా సోదరుడు! భారతీయుడే నా ప్రాణం! భారత దేశపు దేవీదేవతలే నా ఆరాధ్యదైవాలు; భరతభూమి నా చిన్ననాటి ఊయల, పడుచుదనపు పూదోట, వార్ధక్యపు వారణాసి' అని గర్వంగా పలకండి.

– స్వామి వివేకానంద

పార్వతీపుత్ర..
పర్యావరణ మిత్ర

■ 'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు
■ మట్టి విగ్రహాలను పూజించేందుకు ఏర్పాట్లు



తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: అందరు కలిసి వాడవాడల నిర్వహించే వినాయక చవితి వేడుకలను రంగు విగ్రహాలను పూజించే విధానం మానేసి పవిత్రమైన మట్టితో చేసిన విగ్రహాలను పూజిద్దామని మాతృశ్రీ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ నాయుడు అన్నారు. స్థానిక రైల్వే కాలనీలోని మాతృశ్రీ పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పూజించాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో వందల వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నామని, అత్యధికంగా డబ్బులు వృథా చేసి ఎందుకు రంగు విగ్రహాలను పూజించాలి, తక్కువ ధర అయిన మట్టి విగ్రహాలను ఎందుకు పూజించలేకపోతున్నామనే విషయాన్ని ఆలోచించాలన్నారు. ఒకరు రంగు విగ్రహాలను ప్రతిష్ఠిస్తే.. పోటీతత్వంతో వాడవాడలా పర్యావరణానికి హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ప్రోత్సహిస్తున్నారని, వీటిని నిమజ్జనం చేసిన తరవాత అందులోని రసాయనాల మూలంగా పలురకాల జంతుజాలాలు చనిపోవడంతో పాటు ఆ నీటిని తీసుకునే వారికి అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడాటానికి ప్రతి విద్యార్థి మట్టి విగ్రహాలను పూజిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్‌నాయుడు

గతేడాది తయారుచేశాం



మట్టి విగ్రహాలను మా పాఠశాలలో గతేడాది తయారు చేసి ఇంట్లో ఏర్పాటుచేశాం. ఈ ఏడాది పరీక్షల సమయం కావడంతో తయారు చేయలేదు. కాని మట్టి విగ్రహాలను తీసుకుని పూజిస్తాం.

- జీవనజ్యోతి, విద్యార్థిని

నీరు భూమిలో ఇంకదు



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూజించి నిమజ్జనం చేసిన తరవాత అది కరిగి నీటి కింద అట్టలాగా పేరుకుంటుంది. దాంతో నీరు పూర్తిగా ఇంకక పోతే మున్ముందు నీటి లభ్యత కష్టమవుతుంది. అందుకే మట్టి విగ్రహాలు మంచిది.

- హరినాథరెడ్డి, విద్యార్థి

జైజై.. గణేశా..

పాఠశాలల్లో ఘనంగా వినాయకచవితి వేడుకలు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు పాఠశాలల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను కనుల పండువగా నిర్వహించారు.

☛ స్థానిక గీతం పాఠశాలలో బుధవారం వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మట్టి విగ్రహాలను పూజించాలని నినాదాలు చేస్తూ పాఠశాల నుంచి నగరపాల కార్యాలయం వరకు మట్టి విగ్రహాలను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయురాలుశ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ మధురానగర్‌లోని సెవెన్‌హిల్స్ పాఠశాల ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజాది కార్యక్రమాలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. కరస్పాండెంట్ హరనాథశర్మ తదితరులు పాల్గొన్నారు.

☛ కొర్లగుంటలోని శ్రీవారి పాఠశాలలో మట్టి విగ్రహాలపై అవగాహన సదస్సు, వేడుకలను బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి మట్టి విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు.

☛ సత్యనారాయణపురంలోని ఇండియన్ ఫార్చ్యూన్స్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పూజించాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ అమరావతినగర్‌లోని ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం మట్టి విగ్రహాలపై నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. పాఠశాల సీఏఈవో శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు
స్విమ్స్ వైద్యసేవలు

తిరుపతి(స్విమ్స్), న్యూస్‌టుడే: తిరుమలలో వచ్చే నెలలో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు స్విమ్స్ ఆసుపత్రి ద్వారా వైద్యసేవలను అందించనున్నట్లు సంచాలకులు డాక్టర్ రవికుమార్ తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. 40మంది వైద్యులను, 50మంది నర్సింగ్, పారామెడికల్ సిబ్బందిని బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజుల పాటు డెప్యూటేషన్‌పై పంపుతామన్నారు. శ్రీవారి భక్తులు ఈ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదిదేవుడి అండ.. విగ్రహాల కొండ

☛ ఉచితంగా 1,000 పెద్ద ప్రతిమలు పంపిణీకి సిద్ధం ☛ సురేంద్రకుమార్‌రెడ్డి దాతృత్వం

రేణిగుంట, న్యూస్‌టుడే: స్నేహితులతో కలిసి వినాయక చవితి వేడుకలను నిర్వహించేందుకు ఇంటింటికీ వెళ్లి చందాలు అడిగితే.. నాడు ఎదురైన సమాధానాలు ఆ యువకుడిని మార్చి వేసింది.. ఒకరిని అడిగేది ఎందుకని తానే విగ్రహాలు పంపిణీ చేసి సంబరాలు ఘనంగా జరపాలని మొదలైన ఆలోచనే ప్రస్తుతం వేల మంది యువకుల్లో ఉత్తేజాన్ని ఇస్తోంది.

బీఎన్‌కండ్రిగ మండలం వెస్ట్ వరత్తురు గ్రామానికి చెందిన రత్నమ్మ, జయచంద్రల కుమారుడు సురేంద్రకుమార్ రెడ్డి. వినాయక చవితిని అంతటా ఘనంగా నిర్వహించాలన్నది అతని కోరిక. 1996లో విద్యార్థిగా ఉన్నప్పుడు తన చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని కుదవపెట్టి ఐదు పెద్ద విగ్రహాలను కొని ఆ ప్రాంతంలో పంపిణీ చేశారు. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ వ్యాపారంలో అడుగుపెట్టిన అతనికి విజయగణపతి తోడు కావడంతో ఇక వ్యాపారంలో వెనుతిరగలేదు. మొదట ఏడాది 5, తరవాత సంవత్సరం 15, ఆ తరవాత ఏడాది 30 అలా రెట్టింపు వినాయ విగ్రహాల పంపిణీ చేస్తూ వచ్చారు. 1996 నుంచి 2016 నాటికి 975 ప్రతిమలను యువతకు అందించారు. తన గ్రామంలో ప్రారంభించి... నేడు జిల్లా దాటి రాష్ట్ర సరిహద్దులకు కూడా చేరుకుంది. ఎన్ని కమిటీలు వచ్చి అడిగిన కాదనకుండా ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నారు సురేంద్రకుమార్ రెడ్డి. నెల్లూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో స్వామి వారి ప్రతిమలను ఇవ్వడం ప్రారంభించారు. గత ఏడాది 975 విగ్రహాలు పంపిణీ చేస్తే ఈ ఏడాది 1,050 దాటింది. రూ.5 వేలు నుంచి రూ.10 వేలు విలువ చేసే ఒక్కొక్క ప్రతిమను సొంత ఖర్చుతో తయారుచేయిస్తున్నారు. నేడు 1,000 దాటిందంటే ఆ లెఖ్కన లక్షలు ఖర్చువుతుంది. ప్రతి ఏడాది జనవరిలో మంగళంలో 100 మంది పనివారులు విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షణలో ప్రారంభిస్తారు. ప్రతి ఏడాది పండుగ ముందు వారం ప్రతి ప్రాంతంలో నిమజ్జన కమిటీలకు టోకన్లు అందజేసి పండుగ ముందు రోజు మంగళంలో విగ్రహా ప్రతిమల పంపిణీ చేస్తున్నారు.

వాతావరణం కాలుష్యం కాకుండా... వాతావరణం కలుషితం కాకుండా ఉండేలా విగ్రహాల తయారీలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మిగులు మైదా పిండితో పాటు పేపర్ గుజ్జుతో విగ్రహాలు తయారీ చేస్తున్నారు. భవిష్యత్తులో కేవలం మట్టితోనే భారీ విగ్రహాల తయారీకి యంత్రాలను కూడా సిద్ధం చేస్తున్నారు. అటు పర్యవరణం కాపాడుతూ.. ఇటు భక్తిభావం పెంచుతున్నారు ఆయన.



మంగళంలో గత ఏడాది వినాయక విగ్రహం పంపిణీ చేస్తున్న దృశ్యం

దేవుడే తోడు...



ప్రతి ఏడాది స్వామివారి దయతోనే విగ్రహాల పంపిణీ చేస్తున్నాను. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువులు ఇంత ఖర్చు ఎందుకు పెడుతావని వారిస్తునే ఉంటారు. అయినప్పటికీ వారి మాటలు నాకు వినిపించవు. యువకుడిగా ఉన్న రోజుల్లో నిమజ్జన కమిటీలకు ఎదురైన ఇబ్బందులు ఇప్పటికీ గుర్తున్నాయి. విగ్రహాల ఏర్పాటుకు డబ్బులు లేక కొందరు వేడుకలను నిలిపివేసిన ఘటనలు బాధించాయి. అందుకే ఎక్కడ ఇలా జరగకుండా విగ్రహాలు పంపిణీ చేస్తున్నాను. ప్రాణం ఉన్నంతవరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తునే ఉంటాను. కేవలం ఆ ఆదిదేవుడే నాకు అండగా ఉన్నాడు. ఆయన దయతోనే కేంద్ర పర్యాటక శాఖ సంచాలకుడు పదవి కూడా వచ్చింది.

- సురేంద్ర కుమార్‌రెడ్డి



విద్యార్థులకు మట్టి బొమ్మలను అందిస్తున్న కరస్పాండెంట్

మట్టి ప్రతిమలే ముద్దు..

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: మట్టి వినాయకుడిని పూజిస్తే ప్రకృతిని కాపాడినట్లని కేంబ్రిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ కల్పన పేర్కొన్నారు. స్థానిక బాలాజీకాలనీలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడకు అన్ని వనరులను కల్పిస్తున్న ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నీటి సంరక్షణ, మొక్కలు నాటడంతో పాటు పర్యావరణానికి హానికరమైన రంగు విగ్రహాలను నియంత్రించి మట్టి విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. ప్రతివారు తప్పక మట్టి విగ్రహాలను పూజించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలపై చైతన్యం రావాలి



పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలను తెలిసీతెలియక చాలామంది ఏర్పాటుచేస్తారు. రంగు విగ్రహాలు కరగకండా మిగిలిపోయే వాటిని చూపించి విద్యార్థులకు అవగాహన కలిగిస్తే తప్పక మట్టి విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు.

-కుషి, విద్యార్థిని

మట్టిబొమ్మల ఉచిత పంపిణీ

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: వినాయక చవితిని పురస్కరించుకుని స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు, తిరుచానూరు రోడ్డులోని మాయాబజారు షోరూం ఆధ్వర్యంలో మట్టిబొమ్మలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని షోరూం అధినేత లెక్కల సురేష్, భాస్కర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని రెండు షోరూమ్‌ల వద్ద గురువారం మధ్యాహ్నం 2గంటల నుంచి శుక్రవారం వరకు వీటిని అందజేస్తామన్నారు. గత మూడేళ్లుగా వీటిని అందజేస్తున్నామని ప్రకటించారు.

తిరుపతి



వార్షికోత్సవ వేడుకలో కేక్ కోస్తున్న ఏఎస్పీ సిద్ధారెడ్డి

వ్యాయామం జీవితంలో భాగమే

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జీవితంలో వ్యాయామం ఓ భాగమేనని తిరుపతి అర్బన్ జిల్లా ఏఎస్పీ సిద్ధారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక అన్నారావు కూడలిలోని శంకర్ జిమ్ 13వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్ కోశారు. ప్రతి వ్యక్తికి ఫిట్‌నెస్ తప్పనిసరి అని తెలిపారు. ప్రస్తుత కాలంలో క్షణం తీరకలేకుండా గడుపుతూ వ్యాయామాలకు సమయం కేటాయించలేక అనేక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తరచుగా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఏఎస్పీని జిమ్ అధినేత దామోదర్ దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. యువత శ్రీను, సాగర్, జగదీష్, శివ, శ్యామ్, వెంకటేష్, సందీప్, మురళి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ రాఘవ

జిల్లాస్థాయి సదస్సుకు విద్యార్థుల ఎంపిక

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతి విజ్ఞాన కేంద్రంలో జరగనున్న జిల్లాస్థాయి సదస్సుకు నగరానికి చెందిన ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆ విజ్ఞాన కేంద్రం ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఆర్.మణిగండన్ పేర్కొన్నారు. అలిపిరి జూపార్క్ రోడ్డులోని విజ్ఞాన కేంద్రంలో బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్ ఎస్వీయూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు 'స్వచ్ఛభారత్- సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర' అనే అంశంపై తిరుపతి సబ్ సెంటర్ స్థాయి విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో ది స్లోకా బిర్లా స్కూల్ లో ఎనిమిదో తరగతి విద్యార్థిని పి.ఛార్మి మొదటి బహుమతి, భారతీయ విద్యాభవన్‌లో పదోతరగతి విద్యార్థి డి.శరత్ ద్వితీయ బహుమతి సాధించారన్నారు. వీరు ఈ నెల 31న విజ్ఞాన కేంద్రంలో జరగనున్న జిల్లాస్థాయి సదస్సులో పాల్గొంటారని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్‌బీఐ ఎస్వీయూ శాఖ ఎం.వి.రాఘవ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా
టంగుటూరి జయంతి వేడుకలు

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వర్సిటీ పరిపాలన భవనం వద్ద ఉన్న టంగుటూరి విగ్రహానికి ఉన్నతాధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఆవుల దామోదరం మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర విభజనకు ముందు రాయలసీమ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ఉన్నత విద్యను సీమ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో టంగుటూరి కీలకపాత్ర పోషించారని, ఆయన కృషితోనే శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పాటైందని ఉపకులపతి గుర్తుచేశారు. టంగుటూరి ఆశయసాధనకు అనుగుణంగా ఎస్వీయూకు అంతర్జాతీయ స్థాయిలో మరింతగా పేరుప్రఖ్యాతులు తీసుకురావడానికి ఎస్వీయూ వర్గాలన్నీ సంయుక్తంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్వీయూ పూర్వ విద్యార్థి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం తరపున ఇతోధికంగా సహకరిస్తున్నారన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ భాస్కర్, రిజిస్ట్రార్ దేవరాజులు, ప్రిన్సిపాళ్ళు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ దామోదరం

ప్రకాశం పంతులు ఆశయ సాధనకు కృషి

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ టంగుటూరి ప్రకాశంపంతులు ఆశయ సాధనకు కృషి చేయాలని డిస్కం సీఎండీ హెచ్‌వై దొర అన్నారు. బుధవారం తిరుపతిలోని డిస్కం ప్రధాన కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ దొర మాట్లాడుతూ ప్రకాశం పంతులు అందరికీ మార్గదర్శి అన్నారు. కార్యక్రమంలో డిస్కం డైరెక్టర్ పుల్లారెడ్డి, సీజీఎంలు సంగీతరావు, సంతోషరావు, లలిత, సహాయ కార్యదర్శి రాధాజయశ్రీ, జీఎంలు ప్రసాద్, నాగశయన రావు, సురేష్‌కుమార్, రామదాసు, శ్రీనివాసులు, రాజేశ్వరరావు, రఫీ, డీజీఎంలు శ్రీలక్ష్మి, చంద్రశేఖర్, సురేంధర్, ప్రసాద్, డీఈ శారద, కంపెనీ కార్యదర్శి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశంపంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీఎండీ హెచ్‌వై దొర

భారతదేశం జీవ వైవిధ్యానికి నిలయం



ప్రసంగిస్తున్న మహిళా వర్సిటీ వీసీ ఆచార్య దుర్గాభవాని

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: భారతదేశం జీవ వైవిధ్యానికి నిలయమని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. వర్సిటీ సెరికల్చర్ విభాగం ఆధ్వర్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ న్యూ విస్టాస్ ఇన్ బయాలజీ' అంశంపై నిర్వహిస్తున్న రెండురోజుల వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా సావేరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సైన్స్ రంగంలో మరింత అభివృద్ధి సాధించడానికి నూతన పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బెంగళూరుకు చెందిన ఐఎన్‌ఎస్‌ఏ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌ఆర్‌రావ్ మాట్లాడుతూ మనదేశంలో ఔషధ మొక్కల ఉత్పత్తి అధిక శాతం ఉందని చెప్పారు. వాటిని పరిరక్షించి మందులు తయారు చేయాలని సూచించారు. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కల్పించవచ్చని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు. ఐఎన్‌ఎస్‌ఏ శాస్త్రవేత్తలు ఆచార్య కే.ఆర్.శివన్న, డాక్టర్ ఏ.రామకృష్ణ జీవవైవిధ్యంలో ఉన్న నిబంధనలు, ప్రణాళికలపై ప్రసంగించారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య సంధ్యారాణి, ఎస్వీయూ మాజీ వీసీ రాజేంద్ర, సదస్సు కో-ఆర్డినేటర్ సుజాతమ్మ, సెరికల్చర్ విభాగాధిపతి ఆచార్య భారతి, సావిత్రి, నాగలక్ష్మి, ఇతర ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆటో షోరూమ్ అక్రమాలను అరికట్టండి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: నిరక్ష్యరాసులైన ఆటో డ్రైవర్లను ఆటోషోరూమ్‌లు అడుగడుగునా మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.మురళి ఆరోపించారు. బుధవారం రేణిగుంట రోడ్డులో తిరుమల బజాజ్ ఆటో షోరూమ్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ తిరుపతిలో రోజురోజుకు ఆటో షోరూమ్‌లు, ఆటో ఫైనాన్స్‌ల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయన్నారు. వీరి అవినీతి, అక్రమాలు, మోసాల నుంచి ఆటో డ్రైవర్లను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఎంజీఆర్ మాల్‌లో వస్త్రతులాభారం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతి తీర్థకట్టవీధిలోని చెన్నై ఎంజీఆర్ మాల్ బంపర్ డ్రా ద్వారా వస్త్రతులాభారం నిర్వహించనున్నట్లు యాజమాన్యం తెలిపారు. ప్రతి రూ.1000 కొనుగోలుపై కూపన్ ఇవ్వనున్నామని చెప్పారు. బంపర్ డ్రా లో గెలుపొందిన విజేతలు వస్త్ర తులాభారం ద్వారా బరువుకు సరితూగే చీరెలను పొందవచ్చునని తెలిపారు. లక్ష్మీపతి జార్జెట్ శారీ కేజీ రూ.399, విపుల్ షిఫాన్ శారీ కేజీ రూ.499, కంచి వస్త్రకళా పట్టుశారీ కేజీ రూ.1499, కంచిమాళ్యం పట్టుశారీ కేజీ రూ.1899, 6టాప్స్ కేజీ రూ.399, రూ.499, రూ.599, 5 లెగ్గిన్స్ కేజీ రూ.399, రూ.499కు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం బంపర్ డ్రాలో తిరుపతి గ్రామీణ పుదిపట్ల బ్యాంక్ కాలనీకి చెందిన సేపూరి పద్మజ గెలుపొందారని తెలిపారు. కిడ్స్‌వేర్, చుడీదార్స్, డ్రస్‌మెటీరియల్స్‌పై 15శాతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



వస్త్ర తులాభారంలో పాల్గొన్న పద్మజ

తిరుపతి సినిమా



ప్రతాప్ - నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్- జయ జానకి నాయక
విఖ్యాత్- లై
బిగ్‌సినిమా- లై
వేల్‌రామ్స్- బాహుబలి 2
జగత్- ఫిదా
శ్రీనివాస- నక్షత్రం
కృష్ణతేజ- నేనేరాజు నేనేమంత్రి
సంధ్య - ఆనందోబ్రహ్మ
సీవీఎస్- నక్షత్రం
మినీ ప్రతాప్- ఫిదా
శ్రీనివాసతేజ- అనబెల్లె
పీజీఆర్- జయ జానకి నాయక
తేజ - గౌతమనంద
ఐ.ఎస్.మహల్- శివగంగ
పళణి- పోదువగ ఎన్ మనసు తంగం(త)




ముగింపు సమావేశంలో ప్రసంగిస్తున్న పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ

సమాజంపట్ల బాధ్యతగా ఉండాలి

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: విద్యార్థులు, వలంటీర్లు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారంరోజులపాటు ఎల్బీ నగర్, సీతమ్మ నగర్, ఎస్వీయూలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుతోపాటు సమాజ సేవ చేయడం అలవరచుకోవాలని సూచించారు. గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రణాళికతో చదవాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ సుజాతమ్మ, వలంటీర్లు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

GST CDSL Approval/ GST Suvidha కేంద్రాలకు చిత్తూరు జిల్లా ఏరియాలవారీగా Franchisees ఇవ్వబడును. ✆ 91778 00021.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97052 98333.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారు చేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 55164.

EDUCATION

COACHING CENTRES

Sashira Animation మల్టీమీడియా కోర్స్ అన్ని సాఫ్ట్‌వేర్ ఉచితంగా నేర్పించబడును. Free Placement Available. ✆ 96669 12244, 72888 77704.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

REAL ESTATE

FLAT FOR SALE

తిరుపతి- రేణిగుంటరోడ్డునందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats, 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332.

HOUSE FOR SALE

తిరుపతి, అవిలాలలోని నూతన భవనమును స్కూల్, హాస్టల్, కాలేజీ, ఆఫీసులకు వీలుగా ఉన్న భవనమును అమ్మబడును. సంప్ర॥ ✆ 95055 25225.

PLOT FOR SALE

రంగంపేట శ్రీవిద్యానికేతన్ ఇంజినీరింగ్ కాలేజ్ వెనుక రామిరెడ్డిపల్లినందు 90 అం॥ గల ఈస్ట్ ఫేసింగ్, 60 Feet రోడ్‌కు ఆనుకుని ఉన్న ప్లాట్ అమ్మబడును. ✆ 94411 47933.

MM HOMES & Developers వారి తిరుపతి RC రోడ్డు రామాపురం నందు తుడా అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్లు సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ కలదు. ✆ 98851 88510/ 90328 75777.

LEASE / RENT

తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు అతిసమీపంలో 8,000 చ॥అ॥ గల భూమిలో 2,500 చ॥అ॥ కమర్షియల్ 3 అంతస్తుల భవనం Hotel, Rooms లీజుకు, రెంట్‌కు కలదు. ✆ 94443 05358.

TO-LET

మదనపల్లె రింగ్‌రోడ్డు, Opp. చౌడేశ్వరి కల్యాణమండపము దగ్గర 25/100 కొలతలు గల బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. కార్పొరేట్ ఆఫీసులకు, బ్యాంకులకు ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 94414 50647.

తిరుపతి TVS షోరూం, ఇన్‌ఫ్లూయన్స్ ఎదురుగా 1st & 2nd Floors షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 70938 27496.

JOBS

WANTED TYPIST (Girls Only) Nursing and OT Staff. Shanvi Diagnostics, Besides Chandana Ramesh Shopping Mall, Bhavani Nagar, TPT. ✆ 96424 95761, 93922 60006.

Work from Home. Online Computer Jobs. Just typing words. Earn 6000/- to 15500 PM. Daily payments. ✆ 91003 58988. (Tirupati)

WANTED M.Sc. & B.Sc. Nursing Faculty. Attractive Salary. Food & Accommodation Free. TPT. ✆ 97018 93939, 72072 73333.

SSC, ఇంటర్, డిగ్రీ P/F అయిన 15 మంది యువకులకు ఉద్యోగాలు, మంచి జీతం, వసతి కలదు. వయస్సు: 28 సం॥ లోపల. ✆ 81431 90435

పీలేరు పట్టణంలోని కడపరోడ్డునందు గల A/c రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి, సౌత్ ఇండియన్ చెఫ్, వెయిటర్, వెయిటర్స్ క్లీనర్స్ కావలెను. Cont: 79951 75440, 80740 82867.

ఆడ వంటమనిషి & ఫార్చ్యూనర్ BMW ఆటోగేర్ కారు డ్రైవర్ కావలెను. కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లోనే ఉంటూ అన్ని రకాల టిఫిన్స్, వెజ్, నాన్‌వెజ్ వంటలు రుచికరంగా చేయగల ఆడ వంటమనిషి కావలెను. ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతం + మెడికల్ ఇన్సూరెన్స్ ఇవ్వబడును. ప్రతీ సంవత్సరం జీతం 2000/- పెంచబడును. సంప్ర: ✆ 99514 14512 / 98480 14512.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీనందు పనిచేయుటకు 39 మంది స్త్రీ/ పు.లు కావలెను. జీతం: 9,600 + DA 4200 + ఫ్రీ రూం. అర్హత: 10th/ Inter/ Degree P/F. సం॥ సింధూ ప్రమోషన్స్, కె.కె.లే అవుట్, TPT. ✆ 90529 03093.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

WANTED DELIVERY Boys to Cordial Couriers. Salary: 12 to 18,000. Need Bike License, Smart Phone. Contact: 80969 77706.

చిత్తూరుజిల్లా మహల్ BSA హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సులు కావలెను. వివరములకు ఫోన్ నెంబరఉ 94404 49625.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M////F కావలెను. 7097123016, 7097723016.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

హోటల్ మేనక A/c, రాజంపేట నందు పనిచేయుటకు సప్లయర్స్, క్యాప్టెన్స్, వెజ్ & నాన్‌వెజ్ మాస్టర్లు కావలెను. జీతం: 6000/- నుండి 8000/- వరకు ఇవ్వబడును. Cont: 9848170800.

FACULTY / TEACHERS

Urgently required Fresh/ Experienced Female Graduates to Work in Chikkaballapur School, Interview at Chamarajpet, Banglore. Good Salary, Fluent in English. Call: 7815055559

TOURS & TRAVELS

తేది: 2/9 గోవా టూర్ 3 రో॥ 4,500/-. 10/9, 14/9, 18/9 కావేరి పుష్కరాలు 3 రో॥ 3,500/- (తమిళనాడు), 18/9 కావేరి పుష్కరాలు 5 రో॥ 5,000/-. (కర్ణాటక). Infi Tourism, TPT. ✆ 77030 80126.

ఏనుగుల దాడిలో టమోటా పంట ధ్వంసం

పలమనేరు, న్యూస్‌టుడే: ఏనుగుల దాడులు మళ్లీ మొదలయ్యాయి. మంగళవారం రాత్రి మండల పరిధిలోని పెంగరగుంట గ్రామ సమీపంలోని పంట పొలాలపై ఏనుగుల గుంపు దాడులు చేసింది. చంద్రారెడ్డి అనే రైతు గ్రామ సమీపంలో పొలం వద్ద ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నాడు. గుంపుగా వచ్చిన ఏడు ఏనుగులు తన ఎకరా టమోటా పంటను ఆరగించి, ఇష్టానుసారంగా తొక్కి నాశనం చేశాయని రైతు వాపోయాడు. భయభ్రాంతులకు గురైన కుటుంబసభ్యులు ఆటువైపు వెళ్లకుండా మిన్నకుండిపోయారు. సమీపంలోని పలువురు రైతులకు చెందిన పలు పంటల్ని నాశనం చేశాయి. విషయాన్ని వ్యవసాయ, అటవీ శాఖాధికారులకు తెలియజేయటంతో వారు పంట పొలాల్ని పరిశీలించారు. నష్టపరిహారాన్ని అంచనా వేస్తున్నారు.



ఏనుగులు ధ్వంసం చేసిన టమోటా పంట

సాంకేతిక, సమాచార వ్యవస్థపైనే భవిత

డీఆర్‌డీవో శాస్త్రవేత్త వెంకటరమణ

గంగవరం, న్యూస్‌టుడే: భవిష్యత్తు అంతా సాంకేతిక, సమాచార వ్యవస్థపైనే ఆధారపడి ఉందని, ఇందుకు అనుగుణంగా విద్యార్థులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్త ఎన్.వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో 'కెరీర్ స్కోప్ ఆఫ్ ఈసీఈ గ్రాడ్యుయేట్స్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. దేశ ప్రగతి సాంకేతిక, సమాచార వ్యవస్థలు, శాస్త్రీయ ఆలోచనలపైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు ఈ రంగాల్లో రాణించటం వల్ల దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర దిన దినం వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ విద్యాప్రమాణాల్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా నిర్దిష్టమైన ప్రణాళికతో భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ఛైర్మన్ సునీల్ కుమార్, కరస్పాండెంట్ రవీంద్రబాబు, అకడమిక్ సలహాదారు డాక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు వెంకటరమణను శాలువాలు, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డీఆర్‌డీవో శాస్త్రవేత్త వెంకటరమణను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరగా పూర్తిచేయండి

నేరసమీక్షలో ఎస్పీ అభిషేక్ మహంతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి అర్బన్ జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో పెండిగ్‌లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతి పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం అర్బన్ జిల్లాలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను, ఎస్సీఎస్టీ కేసులను సంబంధించి దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఎక్కువ నేరాలకు పాల్పడిన వారు, తీవ్రమైన నేరాలు, ఎర్రచందనం అక్రమరవాణాకు పాల్పడిన వారిపై రౌడీషీట్‌లు ప్రారంభించాలని ఆదేశించారు. మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. రహదారి ప్రమాదాలు అధికంగా చోటుచేసుకునే ముఖ్యప్రాంతాల్లో రోడ్డు భద్రతపై సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా ముఖ్యమైన ప్రదేశాల్లో బీట్లు, పికెట్స్, లార్కింగ్ పాయింట్స్‌ను ఏర్పాటుచేసుకుని అధికారులు తరచూ బీట్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అదృశ్యంపై వచ్చే ఫిర్యాదులపై వెంటనే కేసులను నమోదు చేసి త్వరంగా స్పందించి చర్యలు తీసుకోవాలని అవసరమైతే పక్కజిల్లా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నేర సమీక్షలో తిరుమల అదనపు ఎస్పీ మురళీకృష్ణ, పరిపాలన అదనపు ఎస్పీ శ్రీనివాసులు, క్రైమ్ అదనపు ఎస్పీ సిద్దారెడ్డి, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.



నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ అభిషేక్ మహంతి

కడప జిల్లాలోని తితిదే ఆలయాల్లో పవిత్రోత్సవాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: కడప జిల్లాలో తితిదేకు అనుబంధంగా ఉన్న జమ్మలమడుగులోని శ్రీ నరపుర వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. జమ్మలమడుగులోని ఆలయంలో ఆగస్టు 31న అంకురార్పణ, సెప్టెంబర్ ఒకటిన పవిత్ర ప్రతిష్ఠ, 2న పవిత్ర సమర్పణ, 3న మహాపూర్ణాహుతి, చివరిరోజు సాయంత్రం స్వామి, అమ్మవార్లకు వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. దేవుని కడపలోని ఆలయంలో సెప్టెంబర్ 3న అంకురార్పణ, విష్వక్సేనపూజ జరగనుంది. 4న పవిత్ర ప్రతిష్ఠ, 5న పవిత్ర సమర్పణ, 6న మహా పూర్ణాహుతి, పవిత్ర వితరణ, సాయంత్రం వీధి ఉత్సవం జరగనుంది. ఈ సందర్భంగా తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

పాలనాధికారి ప్రద్యుమ్న

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: మండలాల్లో కీలకంగా వ్యవహరించాల్సిన తహసీల్దార్, ఎంపీడీవోలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న మండిపడ్డారు. జిల్లాలో 46 శాఖలను తాను సమీక్షిస్తున్నానని, మండలస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను మీరు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. బుధవారం రాత్రి తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పీఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, డీఆర్‌డీఏ, డ్వామా, ఆరోగ్య శాఖ తదితర శాఖాధికా రులు మండలస్థాయిలో ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాలన్నారు. అప్పుడే ప్రభుత్వ శాఖల పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 62వేల హెక్టార్లలో దారిద్ర్యరేఖకు దిగువనున్న ఎస్సీ, ఎస్టీ రైతు కుటుంబాలకు మామిడి మొక్కలను అందజేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక మండలస్థాయి ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 50శాతం గృహాలు మంజూరు చేశామన్నారు. పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 10 పథకాల అమలు తీరుపై మండల అధికారులకు లక్ష్య నిర్దేశన చేశారు. నీరు-ప్రగతి, పంట సంజీవిని, ఉద్యాన పంటలు, బిందు సేద్యం, ఓడియఫ్ గ్రామాల ఎంపిక, సీసీ రోడ్లు, హౌసింగ్ వివిధ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరుపై సమీక్షించారు. జేసీ-2 చంద్రమౌళి, సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో అబ్దుల్ మున్నాఫ్ తదితరులు పాల్గొన్నారు.

☛ సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న హంద్రీ నీవా పనుల పురోగతిపై సదరు శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం జరిగిన సమీక్షలో పనులు సెప్టెంబర్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

వేరుసెనగ రైతులకు.. రూ.18.39 కోట్ల పంట నష్టపరిహారం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : ఎట్టకేలకు పెండింగ్‌లో ఉన్న 2015 వేరుసెనగ నష్టపరిహారం బిల్లుకు మోక్షం లభించింది. ఆంక్షల కారణంగా జిల్లా ఖజానాలో ఆగిపోయిన పరిహారం నగదు రూ.18.39 కోట్లు రైతుల ఖాతాల్లో జమకు అనుమతిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వేరుసెనగ రైతులకు ఆర్థిక భరోసా దక్కనుంది. తీవ్ర వర్షాభావం కారణంగా 2015లో వేరుసెనగ పంట ఎండిపోయి రైతులు నష్టపోవడం జరిగింది. వ్యవసాయ శాఖ పంట నష్టంపై అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపింది. నివేదికల ఆధారంగా వేరుసెనగ పంటకు నష్ట పరిహారంగా 1,71,894 మంది రైతులకు రూ.128.61 కోట్లు మంజూరు చేసింది. రైతుల బ్యాంకు, ఆధార్ నంబర్ల ఆదారంగా జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో రూ.110 కోట్లు రైతుల ఖాతాలకు జమచేశారు. ఆధార్, బ్యాంకు నంబర్ల తప్పులను సవరించి వ్యవసాయ శాఖ రెండో దఫాగా ఖజానాకు బిల్లును అందచేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆంక్షల కారణంగా బిల్లు ఆగిపోయింది. ఆగిపోయిన బిల్లుకు సంబంధించి 26,964 మంది రైతులకు గాను రూ.18,39,73,032 నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. సత్వరమే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని ఉత్తర్వులో పేర్కొంది. కొన్ని నెలలుగా వేరుసెనగ పంట నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడింది.

ఉద్యాన రైతులకు రూ.4.44 కోట్లు

జిల్లాలో 2015 నవంబరు, డిసెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు ఉద్యాన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసా లభించింది. పంట కోల్పోయిన బాధిత రైతులకు నష్టపరిహారంగా రూ.4.44 కోట్లు మంజూరు చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నీలి 'నీడ'లు.. స్వచ్ఛ 'బీట'లు

(మొదటి పేజీ తరువాయి) గ్రామపంచాయతీని, ప్రతి జిల్లా అధికారి ఓ మండలాన్ని దత్తత తీసుకుంటేనే.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే ఆస్కారం ఉంది.

మిగతా జిల్లాల్లో అలా ముందుకు..

రాష్ట్రంలో కొన్ని జిల్లాలు 'బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాలు'గా ప్రకటించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. పశ్చిమగోదావరి, నెల్లూరు జిల్లాలు వచ్చే అక్టోబర్ 2నాటికి, ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాలు డిసెంబర్ ఆఖరుకి, విజయనగరం, గుంటూరు జిల్లాలను 2018 మార్చి ఆఖరుకి ఓడీఎఫ్‌గా జిల్లాలుగా ప్రకటించనున్నారు. ఆయా జిల్లాల్లో లక్ష్యాలు దాదాపు పూర్తయ్యాయి. చిత్తూరుకు తోడుగా అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లోనే వెనుకబాటు ఉంది. ఈ జిల్లాలు 20 నుంచి 30శాతం మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను సాధించాయి. రానున్న మూణ్నాలుగు నెలల్లోనే మిగతా 70-80శాతం లక్ష్యాలు సాధించడం కష్టసాధ్యం. ప్రస్తుతం చిత్తూరుకు 12వ స్థానంలో నిలవగా.. అనంతపురం జిల్లా అట్టడుగున ఉంది.

ఇవీ కారణాలు

➾ ప్రభుత్వ సర్వే ప్రకారం మిగతా జిల్లాలతో పోల్చుకుంటే చిత్తూరులో మరుగుదొడ్డి ఉన్న కుటుంబాల సంఖ్య చాలా తక్కువ. ఉభయ గోదావరి జిల్లాల్లో వీటి సంఖ్య ఎక్కువ. దీంతో చిత్తూరు, అనంతపురం జిల్లాలకు 5లక్షల లక్ష్యాన్ని నిర్దేశించిగా, మిగతా జిల్లాలకు 2నుంచి 3లక్షలు మాత్రమే ఇచ్చారు. అక్కడ లక్ష్యం మన జిల్లా కంటే ముందుగా పూర్తయ్యింది.

➾ గతంలో మరుగుదొడ్ల నిర్మాణం తర్వాత బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరిగేది. దీంతో చాలా మంది నిరాశతో మంజూరైన వాటిని కూడా నిర్మించుకోలేదు. అదే ఒరవడి కొనసాగుతోంది.

➾ తూర్పు కంటే పశ్చిమ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం ఆలస్యంగా నడుస్తోంది. ఇక్కడ సరిపడా నీటి లభ్యత లేకపోవడమూ కారణమే.

➾ రెండు నెలలుగా మరుగుదొడ్ల బిల్లులు త్వరగా మంజూరవుతున్నాయి. గతంలో రూ.కోట్లలో బిల్లులు పెండింగ్‌లో ఉండేవి. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా రూ.65వేల బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయంటే ఆశ్చపరిచే విషయమే. ఇక కొన్ని కారణాలతో రూ.13 లక్షల బిల్లులు తిరస్కరించారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం రూ.146 కోట్లను మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మంజూరుచేశారు.

గృహనిర్మాణంలో కన్పించని పురోగతి

జిల్లాలో గృహనిర్మాణ శాఖ తీరు నత్తకు మేనత్తలా ఉంది. మూడేళ్లుగా రాష్ట్రప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద 31,876 పక్కాగృహాలను మంజూరు చేసింది. లబ్ధిదారుల ఐడీని కూడా క్రియేట్ చేశారు. నేటికీ వందల సంఖ్యలో గృహాలు వివిధ దశల్లో ఉండగా, 233 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యిందంటే పరిస్థితి అర్థమవుతోంది. కేంద్ర ప్రభుత్వ పథకం పీఎంఏవై కింద 3372 ఇళ్లు మంజూరయ్యాయి. 14 మాత్రమే పూర్తయ్యాయి. మిగతా జిల్లాలతో పోల్చుకుంటే ఈ విషయంలో మన జిల్లా వెనుకబడింది. సాధారణంగా గృహాల బిల్లులు దశలవారీగా మంజూరవుతాయి. ఒక దశ పూర్తి చేసిన తర్వాత దానికి సంబంధించిన బిల్లు మంజూరైతే, లబ్ధిదారుడు రెండో దశ నిర్మాణం చేపటకటడం సహజం. అయితే, బిల్లుల మంజూరులో ఆలస్యం వల్లే లబ్ధిదారులు పనులు చేయించడం లేదు. బిల్లులు సరిపోక కొందరు, నిబంధనల ప్రకారం నిర్మించుకోవడానికి ఇష్టపడక మరికొందరు ముందుకురావడం లేదు. లబ్ధిదారుల ఎంపికలో జన్మభూమి కమిటీల జోక్యం, బిల్లుల మంజూరులో అధికారుల చేతివాటంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. పని చేయని వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొలగించి కొత్తవారిని నియమించుకుని, లక్ష్యాల్ని అధిగమించాలని బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సూచించారు. కలెక్టర్‌తో పాటు ఉన్నత స్థాయి అధికారులు రంగంలోకి దిగి గృహాల నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

అన్నిశాఖల సమన్వయంతో..

అవసరమున్న మేరకు మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని మన జిల్లాకు అధికంగా కేటాయించారు. దీంతో నిర్మాణం బాగున్నా.. లక్ష్యాలను అధిగమించడానికి ఆలస్యమవుతోంది. ఏడాది చివరి కల్లా లక్ష్యాల్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. ఆర్‌డబ్ల్యూఎస్‌తో పాటు రెవెన్యూ, మండల పరిషత్, డ్వామా శాఖల్ని సమన్వయం చేస్తాం. త్వరలో ఆయా శాఖలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తాం. వారికి లక్ష్యాలను సూచిస్తాం. మరుగుదొడ్లను నిర్మించుకోవడానికి ప్రజలు స్వతంత్రంగా ముందుకు రావాలి. నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ వారం రోజుల్లోనే బిల్లులు మంజూరు చేస్తున్నాం. పక్కాగృహాల నిర్మాణంపైనా ప్రత్యేకంగా దృష్టి సారించి, వేగవంతం చేస్తాం.

-పీఎస్ ప్రద్యుమ్న, కలెక్టర్, చిత్తూరు

గణనాథుడికి ఘన ఆదాయం..



హుండీల లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈవో పూర్ణచంద్రరావు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి హుండీల లెక్కింపు ద్వారా రూ.53,77,084 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు తెలిపారు. బుధవారం ఆలయ ఆస్థాన మండపంలో హుండీల లెక్కింపు చేపట్టారు. గడచిన 18 రోజుల్లో స్వామివారికి ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో వివరించారు. హుండీల లెక్కింపు ద్వారా 65 గ్రాముల బంగారం, 570 గ్రాముల వెండి వచ్చినట్లు తెలియజేశారు. యూఎస్‌ఏ డాలర్లు 655, యూఏఈ దినార్లు 135, సౌదీ అరేబియా రియాల్స్ 172 వచ్చాయన్నారు. అన్నదానం హుండీ ద్వారా రూ.6702 ఆదాయం సమకూరిందన్నారు. రద్దు చేసిన రూ.వెయ్యి, రూ.500 నోట్లు రూ.35 వేలు హుండీలో భక్తులు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ హెచ్‌జీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, ఆలయ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మీతో ఒప్పందం వద్దు..

(మొదటి పేజీ తరువాయి) సమయంలో కార్యాలయంలో కమిషనర్, ఆదనపు కమిషనర్ లేకపోవడంతో వారు కార్యదర్శి బాలాస్వామిని కలిసి ఒప్పంద పత్రాలను అందజేసేందుకు ప్రయత్నించారు. అయితే కమిషనర్ సెలవుపై వెళ్లడంతో ఈ వ్యవహారం కమిషనర్‌కు సంబంధించినది అని, ఆయన సమక్షంలో చర్చించుకోవాలని బాలాస్వామి వారికి స్పష్టం చేశారు. దీంతో కొందరు వ్యక్తులు కార్యాలయం బయటకు వచ్చి అధికారులు ఒప్పంద పత్రాలు తీసుకోకపోతే దహనం చేస్తామంటూ హెచ్చరించారు. నగరపాలిక అధికారులు ఏడాదిగా శ్రమించి కాలనీవాసులను ముంబైకి తీసుకెళ్లి అక్కడి ప్రభుత్వం నిర్మించిన బహుళ అంతస్థులను పరిశీలించిన అనంతరం అంగీకరించిన కాలనీవాసులు ఇప్పుడు మాటమార్చడంపై అధికారులు గుర్రుగా ఉన్నారు.

కూలీలపై సమ్మెట పోటు!

(మొదటి పేజీ తరువాయి) పైగా డిపార్టుమెంటల్ ఉద్యోగులు విధుల్ని బహిష్కరించారు. జీడీఎస్‌లు తపాలా శాఖకు పునాదుల్లాంటి వారు. వీరంతా వరుసగా వారం రోజుల పాటు విధుల్ని బహిష్కరించడంతో ఆ శాఖకు తీరని నష్టం కలిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు నిలిచిపోయాయి.

అంకెల్లో జిల్లా తపాలాశాఖ

■ డివిజన్లు= 2 (చిత్తూరు, తిరుపతి) ■ హెడ్ పోస్టాఫీసులు= 5 (చిత్తూరు డివిజన్‌లో 2, తిరుపతి 3) ■ సబ్ పోస్టాఫీసులు= 121 (చిత్తూరు 51, తిరుపతి 70) ■ బ్రాంచి పోస్టాఫీసులు= 768 (చిత్తూరు 374, తిరుపతి 394) ■ గ్రామీణ డాక్ సేవకుల పోస్టులు= 1740 (839+ 901)■ పనిచేస్తున్న వారు= 1521 (750=771) మిగతావి ఖాళీలు.■ ఒక్క రోజులో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు= సుమారు 77వేలు (చిత్తూరు డివిజన్‌లో 32 వేలు, తిరుపతిలో 45వేలు) ■ తపాలాశాఖ డిపార్టుమెంటల్ ఉద్యోగులు= 443 (చిత్తూరు 193, తిరుపతి 250)

నిలిచిన బిల్లులు

పనికి తగ్గ వేతనం, ఇతర ఉద్యోగులతో సమాన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జీడీఎస్‌లు సమ్మె చేశారు. వీరు విధుల్ని బహిష్కరించడంతో తపాలా సేవలు పట్టణాల్లో పాక్షికంగా, గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా నిలిచిపోయాయి. సమ్మె జరిగిన వారం రోజుల పాటు పట్టణాల్లో డిపార్టుమెంటల్ సిబ్బంది ద్వారా ఉత్తరాలను బట్వాడా చేశారు. తమకు రావాల్సిన 18నెలల అలవెన్సుల కోసం బుధవారం వారు కూడా విధులు బహిష్కరించడంతో సమస్య జటిలమైంది. ఉపాధిహామీ పనుల బిల్లులు అందక కూలీలు ఇబ్బంది పడుతున్నారు. చిత్తూరు, తిరుపతి డివిజన్ల పరిధిలో కూలీలకు పంపిణీ చేయాల్సిన దాదాపు 8.84 కోట్ల నిధులు ఆగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం బిల్లులు చెల్లించేది కూడా వీళ్లే కావడంతో ఆ చెల్లింపులూ ఆగిపోయాయి. గృహనిర్మాణశాఖ తరపున మంజూరయ్యే బిల్లులు లబ్ధిదారులకు అందక ఇళ్ల నిర్మాణం సాగడం లేదు. జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయాల్సిన అన్నిరకాల ఉత్తరాలు 2లక్షల వరకు మిగిలిపోయాయి. ఆయా సబ్ పోస్టాఫీసుల్లోనే మగ్గుతున్నాయి.



చిత్తూరు ప్రధాన కార్యాలయం ఎదుట వారం పాటు సమ్మె చేసిన గ్రామీణ డాక్ సేవకులు

ప్రత్యామ్నాయం ఏర్పాటుచేశాం

జీడీఎస్‌ల సమ్మె కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చోట్లా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేశాం. సంబంధీకులు గుర్తింపుకార్డుతో తపాలా కార్యాలయాలకు వస్తే వారికి ఉత్తరాలను అందించాం. వీలైనన్ని ప్రాంతాల్లో జీడీఎస్‌ల స్థానాల్లో తాత్కాలిక సిబ్బందితో పనిచేయించాం. వీరి సమ్మెతో పట్టణాల్లో ఎలాంటి ఇబ్బంది కలగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో పాక్షికం మాత్రమే. జీడీఎస్‌ల సమస్యల పరిష్కారానికి 14మందితో కూడిన కమలేష్ చంద్ర కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందించింది.. ప్రక్రియ నడుస్తోంది.

- విజయ్‌కుమార్, ఎస్‌ఎస్పీ (సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్స్), చిత్తూరు.

రంగులద్ది.. రమణీయంగా తీర్చిదిద్ది



ప్రదర్శనలో దుస్తులు కొనుగోలు చేస్తున్న విద్యార్థినులు

ముత్యాలతో మురిసిపోయే దండలు.. పూసలతో గలగలమనే గాజులు.. మట్టి కుండలతో మైమరిపించే ఫ్లవర్‌వాజ్‌లు.. మట్టితో తయారు చేసిన బుద్ధ విగ్రహాలు, వినాయకుడి ప్రతిమలు, దీపాలు వెలిగించే ప్రమిదలకు అందమైన రంగులద్ది ఆకర్షణీయంగా తయారు చేశారు. మగువల మనసు దోచేలా ఆభరణాలను రూపొందించారు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చేలా వినూత్న వస్త్రాలను రూపుదిద్దారు. తాము తయారు చేసిన అందమైన ఆభరణాలు, వస్తువులను ప్రదర్శనగా ఉంచి అమ్మకాలు చేపట్టారు.. వీరెవరో కాదు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బి.ఒకేషనల్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు చదువుతున్న విద్యార్థినులు.

- న్యూస్‌టుడే, మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి)

- చదువుతూ.. ఉపాధి
- వృత్తి విద్యాకోర్సుల్లో బాలికల ప్రతిభ
- ఆదర్శం.. మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గృహవిజ్ఞాన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బి.ఒకేషనల్ ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ అప్పరల్ డిజైనింగ్ కోర్సు నడుస్తోంది. ఈ కోర్సులో చేరిన విద్యార్థినులకు చదువు, సామాజిక అంశాలతోపాటు కుట్లు, అల్లికలు, చిత్రలేఖనం, టైలరింగ్, తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థినులు చదువుతూనే సృజనాత్మకతను జోడిస్తూ నూతన డిజైన్లలో వస్తువులు రూపొందిస్తున్నారు. వీరు తయారు చేసిన వస్తువులు, డిజైన్లతో ఏటా వర్సిటీలోనే ప్రదర్శన నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి బుధవారం వరకు వర్సిటీ సైన్స్ బ్లాకులో ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినులు ప్రదర్శన, అమ్మకాలు చేపట్టారు. పలు రకాల నూతన ఉత్పత్తులు, వస్తువులతో ప్రదర్శన ఆకట్టుకుంటోంది. బతకడానికి చదువుతోపాటు చేతి ఉత్పత్తుల్లో కూడా ప్రావీణ్యాన్ని పొందాలని, తద్వారా ఉద్యోగం కోసం వెతకడం కంటే సొంత వ్యాపారం పెట్టి పది మందికి ఉపాధి కల్పించవచ్చని అంటున్నారీ విద్యార్థినులు. అభిప్రాయాలు వారి మాటల్లోనే.

చదువే ఒక ఫ్యాషన్



ఎప్పుడూ ఒకేలా ఉండటం మాకు నచ్చదు. అందుకే భిన్నంగా ఆలోచిస్తుంటాం. ఇంటర్ తర్వాత అందరిలాగే డిగ్రీలో చేరాలనుకోలేదు. ఏదైనా కొత్తగా ఉండే కోర్సులో చేరాలనుకుని ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులో చేరాం. ఇక్కడ చేరాకు మాకు అన్నింటికంటే పెయింటింగ్ అంటే చాలా ఇష్టం. అందుకే ఎక్కువగా పెయింటింగ్‌పై ఆసక్తి చూపాం. గ్లాస్ పెయింటింగ్, పాట్ పెయింటింగ్ వేశాం. నెలరోజుల్లో వంద రకాల పెయింటిగ్స్ వేశాం. కొన్ని రోజుల్లో దీపావళి పండుగ వస్తుంది. అందుకని మట్టి దీపాలను తీసుకొచ్చి వాటికి అందంగా రంగులు వేశాం. ఐదు దీపాలు కలిసి ఒక సెట్‌గా ఉంటాయి. ఒక్కో సెట్‌ను రూ.50నుంచి రూ.వంద వరకు అమ్ముతున్నాం. మాలో దాగి ఉన్న సృజనను, ప్రతిభను వెలికితీయడానికి ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతోంది. భవిష్యత్తులో సొంతవ్యాపారం ప్రారంభించాలనే ఆలోచన ఉంది.

- లీల, స్వాతి - ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినులు

మా వస్తువులు అందరూ కొంటారు



ఫ్యాషన్ వస్తువులు తయారు చేయడం అంటే చాలా ఇష్టం. అందుకే ఈ కోర్సులో చేరాం. మేము మహిళా వర్సిటీలో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులో చేరాక చదువుతోపాటు ఉపాధి పొందడానికి అవసరమైన చాలా విషయాలు నేర్చుకున్నాం. గాజులు, చెవిపోగులు, బ్రేస్‌లెట్లు, చైన్లు, వాల్ హ్యాంగింగ్స్, గ్రీటింగ్ కార్డులు, డోర్ హ్యాంగింగ్స్, జడ క్లిప్స్, కుషన్స్, ఇంటి పరికరాలు అన్నీ తయారు చేశాం. వీటి తయారీకి కావాల్సిన ముడి పదార్థాలను కొనుగోలు చేశాం. ఐదుగురు స్నేహితులం కలిసి 20 రోజుల్లో 50 రకాల వస్తువులు తయారు చేశాం. తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలో పెట్టాం. రూ.20 నుంచి రూ.2,300 వరకు వస్తువును బట్టి ధరను నిర్ణయించి అమ్మకాలు చేస్తున్నాం. మా వస్తువులు చాలా మంది కొంటున్నారు. ఇంకా కావాల్సిన వారు ఆర్డర్లు ఇస్తున్నారు. వారి వద్ద ఆర్డర్ తీసుకుని వారంరోజుల్లో వారికి నచ్చిన వస్తువులు తయారు చేసి ఇస్తున్నాం. మాపై మాకు నమ్మకం కలగడానికి, భవిష్యత్తులో సొంత వ్యాపారం పెట్టడానికి ఈ ప్రదర్శన ఎంతగానో తోడ్పడుతోంది.

- జాహ్నవి, శ్రీలలితవైష్ణవి, లత, రజిని, దీప

పాట్ పెయింటింగ్ వేశాం



వర్సిటీలో ఏటా మా కోర్సు ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేస్తాం. గతేడాది మా సీనియర్లు ఏర్పాటు చేసిన ప్రదర్శన చూశాం. వారి సలహాలు, సూచనలతో ఈ ఏడాది మేము కూడా కొన్ని వస్తువులు తయారు చేయాలనుకున్నాం. అన్నింటికంటే ప్రస్తుతం పాట్ పెయింటింగ్ వేస్తే అందరూ కొంటారని ఆలోచించి పాట్ పెయింటింగ్ వేశాం. స్నేహితులందరం కలిసి 250 పాట్లపై పలు రకాల పెయింటింగ్స్ వేశాం. నెలరోజుల్లో 250 రకాల పాట్ పెయింటింగ్స్ వేశాం. వీటిని ఫ్లవర్ వాజ్‌లుగా ఉపయోగించుకోవచ్చు. డిజైన్ బట్టి రూ.120 నుంచి రూ. 250 వరకు ధరను నిర్ణయించి అమ్ముతున్నాం. చాలా మంది కొనుగోలు చేస్తున్నారు. మాకు చాలా గర్వంగా ఉంది. చదువుతుండగానే ఉపాధిని పొందేలా ఇక్కడి అధ్యాపకులు శిక్షణ ఇస్తున్నారు.

- భార్గవి, సాయిఅనుష, లిఖిత, - ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినులు

సరికొత్త డిజైన్ల వస్త్రాలు అందిస్తాం



సరికొత్త డిజైన్లతో వస్త్రాలను తయారు చేస్తాం. ప్రస్తుతం యువత, మహిళలు అనుసరిస్తున్న డిజైన్లను గుర్తించి అలాంటి వాటికి మరింత సృజనాత్మకతను జోడించి సరికొత్త వస్త్రాలను రూపొందించాం. చిన్న పిల్లలు, యువతులు, విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగాలు చేసే మహిళలు, వృద్ధులు అందరికీ నచ్చేలా వస్త్రాలను డిజైన్ చేశాం. డిజైన్ చేసిన వస్త్రాలను ప్రదర్శనగా పెట్టాం. వీటితోపాటు చేనేత వస్త్రాలను తెచ్చి అమ్ముతున్నాం. డ్రస్ మెటీరియల్స్ అందుబాటులో పెట్టాం. ఎవరైనా తాను నచ్చిన మెటీరియల్‌ను తీసుకుని మాకు కొలతలు ఇస్తే వారికి నచ్చినట్లుగా డ్రస్‌లను కుట్టి ఇస్తున్నాం. వర్సిటీలో చాలా మంది విద్యార్థినులు, అధ్యాపకులు కొనుగోలు చేస్తున్నారు. చదువుతుండగానే ఉపాధి పొందగలిగే అవకాశం దొరకడం సంతోషంగా ఉంది.

- సాహిత్య, ఉమాదేవి, జాహ్నవి
- ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినులు

ముక్కంటికి.. పుష్ప నివేదన

- సేంద్రియ సాగుతో కూరగాయల పెంపకం
- వన క్షేత్రంగా 'భరద్వాజ తీర్థం'





పచ్చని మొక్కల మధ్య.. సర్పాంగ సుందరంగా కన్పిస్తున్న సర్వేశ్వరుడు

పత్రం.. పుష్పం.. ఫలం.. తోయం ఇలా.. భగవంతుని పూజకు అన్నీ అర్హమే. ఏ విధంగా పూజించినా పరమాత్ముడు.. సంతసించి అనుగ్రహిస్తాడని వేదవాఙ్మయం చెప్తోంది. వీటిని స్వయంగా సాగు చేసి.. భగవంతునికి నివేదన చేయాలన్న సంకల్పంతో.. ఏడాది కిందట ముక్కంటి ఆలయానికి సమీపంలోని భరద్వాజతీర్థం వద్ద వనక్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇక్కడ నుంచి అర్చనకు బిల్వపత్రాలు.. అలంకరణలు వివిధ రకాల పుష్పాలతో సిద్ధమైన పుష్పమాలికలు వెళ్తున్నాయి. తాజాగా.. సేంద్రియ ఎరువులతో పండించిన తాజా కూరగాయలు ఆలయంలోని అన్నదాన మండపానికి వెళ్తుండటం విశేషం. అంతేకాదు.. చుట్టూ ఎత్తయిన పర్వత శ్రేణులు.. వాటి మధ్యన పరుచుకున్న పచ్చదనంతో విస్తరించిన వనక్షేత్రం.. చల్లటి గాలుల మధ్య.. అక్కడక్కడ కొలువుదీరిన దేవతా మూర్తుల సందర్శన మనసుకు ఎంతో ప్రశాంతతను ఇస్తోంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఆలయ ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు భరద్వాజుడు. ఇక్కడ కొలువైన వాయులింగేశ్వరుని పూజించి ముక్తిని పొందిన దివ్య ప్రదేశమే భరద్వాజ ఆశ్రమం. ఆశ్రమానికి సమీపంలో శివలింగాన్ని ప్రతిష్ఠించుకుని, నిత్యాభిషేకాల కోసం ఆయన ఏర్పాటు చేసిన పుష్కరిణే భరద్వాజతీర్థం. ఇలా ఈ ప్రదేశం ఎంతో ప్రాశస్త్యాన్ని సంతరించుకుంది. ఇక్కడ నుంచి దాదాపు 5,300 ఎకరాల్లో కైలాసగిరి పర్వతశ్రేణులు వ్యాపించి ఉన్నాయి. ఏడాది కిందట భరద్వాజతీర్థం సమీపంలో.. మూడెకరాల విస్తీర్ణంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సూచన మేరకు ఆలయ అధికారులు వనక్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కైలాసగిరి పర్వత శ్రేణుల్లో పచ్చదనం వృద్ధికి అవసరమైన మొక్కల సంరక్షణతో పాటు పూలమొక్కలు, బిల్వం మొక్కలు, తాజాగా కూరగాయల సాగుతో.. ఇక్కడి వనక్షేత్రం సత్ఫలితాలను సాధిస్తోంది.



పూలసాగు మధ్య.. ఆకర్షణగా నిలిచిన అమ్మవారి విగ్రహం

పత్రం.. పుష్పం.. సమర్పయామి

బిల్వ పత్రాలంటే.. శివునికి ఎంతో ఇష్టం. ఎంతో శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలోనూ పలువురు అధికారులు బిల్వ వనాల ఏర్పాటుకు సంకల్పించినా సాకారం దాల్చలేదు. కొందరు చేపట్టినా.. సరైన పర్యవేక్షణ లేక మొక్కలు కనుమరుగయ్యాయి. అన్నీ రకాల మొక్కలతో పాటు.. ప్రస్తుతం ముక్కంటి ఆలయానికి సమీపంలోని వనక్షేత్రంలో బిల్వ మొక్కల సాగును ప్రత్యేకంగా చేపడుతున్నారు. కొంత మేర పెద్దయిన చెట్ల నుంచి.. రోజూ బిల్వ పత్రాలు ముక్కంటి ఆలయానికి వెళుతున్నాయి. స్వామి, అమ్మవార్ల పుష్పకైంకర్యం కోసం.. రోజా, మల్లెలు, దేవగన్నేరు, నందివర్ధనం తదితర పుష్ప మొక్కల నుంచి వచ్చే పుష్పాలతో రోజూ ఆలయానికి పుష్పమాలికలు వెళ్తున్నాయి.



పండిన గోంగూరను కోస్తున్న కూలీలు

ఫలించిన ప్రయోగం

ఇక్కడి వనక్షేత్రంలో.. అక్కడక్కడ ఖాళీ ఉన్న ప్రదేశాల్లో.. బెండ, గోంగూర, గోరుచిక్కుడు తదితర రకాల కూరగాయలను సాగు చేశారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం లేకుండా.. గోశాల నుంచి గోమయాన్ని సేంద్రియ ఎరువుగా మార్చుచేసి ఇక్కడి కూరగాయలు పండిస్తున్నారు. నెలన్నర కిందట సాగు ప్రారంభించారు. ఇప్పటి వరకు ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన మండపానికి 85 కిలోల గోంగూరను, ఐదు కిలోల బెండకాయలు, గోరుచిక్కుళ్లు అందజేయగల్గినారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సాగు ఫలించడంతో ప్రస్తుతం మరిన్ని కూరగాయలు, ఆకుకూరల సాగుకు సన్నాహాలు సిద్ధమవుతున్నాయి. వీలైనంత మేర తాజా కూరగాయలు ఇక్కడ నుంచే పంపాలన్నది లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి.



పచ్చని మొక్కలతో ఆహ్లాదకరంగా ఉన్న వనక్షేత్రం

'వనం.. మనం' లక్ష్యంగా అడుగులు

వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రభుత్వం వనం-మనం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారు. ఉన్నతాధికారుల సూచనతో.. ఇక్కడి వనక్షేత్ర నిర్వాహకులు చుట్టూ ఉన్న కైలాసగిరి పర్వత శ్రేణుల్లో పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 25 రోజుల వ్యవధిలో.. అవసరమైన ప్రాంతాల్లో దాదాపు నాలుగు వేల మొక్కల వరకు నాటారు. కొద్ది రోజులు సమయం తీసుకుని మళ్లీ.. ఇక్కడి వనక్షేత్రంలో ఉన్న తురాయి, వేప, చింత, సపోటా, నేరేడు, అల్లనేరేడు వంటి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి.

సేంద్రియ సాగు విస్తరణకు శ్రీకారం



ఆలయానికి సంబంధించి సాగుకు యోగ్యమైన స్థలం ఎంతో ఉంది. వన క్షేత్రం ద్వారా ప్రయోగాత్మకంగా పుష్పాలు, కూరగాయలు, బిల్వ మొక్కల సాగు చేపట్టాం. అనుకున్న రీతిలో ఫలితాలను ఇచ్చింది. మరింతగా వీటి సాగును విస్తృతం చేయదల్చాం. రాహు, కేతు పూజలకు అవసరమయ్యే నిమ్మకాయలను ఇక్కడి వనక్షేత్రం నుంచి పంపేందుకు వీలుగా సన్నాహాలు చేస్తున్నాం. తొట్టంబేడు మండలం రామచంద్రాపురం వద్ద ఖాళీగా ఉన్న ఆలయ స్థలంలో సేంద్రియ సాగుకు శ్రీకారం చుడుతున్నాం. ఇందుకోసమని సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. భరద్వాజతీర్థం వద్ద మరింత పూలమొక్కలను సాగు చేయడం, తద్వారా వచ్చే పుష్పాలు స్వామి, అమ్మవార్లతో పాటు పరివార దేవతామూర్తుల అలంకరణకు పంపాలన్నది సంకల్పం. బిల్వ వనాన్ని మరింతగా అభివృద్ధి పరుస్తాం. భక్తుల సౌకర్యార్థం త్వరలో నక్షత్ర వనాన్ని అందుబాటులోనికి తీసుకురావాలని నిర్ణయించాం.

- భ్రమరాంబ, ఈవో, శ్రీకాళహస్తీశ్వరాలయం

పచ్చదనం పెంపే లక్ష్యం



వీలైనంత మేర పచ్చదనం పెంపు లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఆలయ ఈవో సూచనలతో ప్రస్తుతం వనక్షేత్రంలోని పలు మొక్కలను కైలాసగిరి పర్వత శ్రేణుల్లో నాటించాం. ప్రయోగాత్మకంగా కూరగాయల సాగుకు శ్రీకారం చుట్టాం. పూల మొక్కలను మరింతగా విస్తరించనున్నాం. త్వరలో వర్మీకంపోస్టు యూనిట్లు ఏర్పాటుకు ఆలయ అధికారులు ఆమోదించారు. గోశాల నుంచి వచ్చే గోమయం, తదితర వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసి ఇక్కడి మొక్కలను ఎరువుగా వేయనున్నాం. ముక్కంటి ఆలయం, కైలాసగిరి పర్వత శ్రేణుల్లో పచ్చదనాన్ని వృద్ధి పరచడమే లక్ష్యంగా చేసుకున్నా.

- శివకుమార్, ఉద్యాన అధికారి, శ్రీకాళహస్తీశ్వరాలయం

మేమున్నామని.. మీకేం కాదని

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే

- ఆధునిక పద్ధతులతో శిక్షణ
- చిన్నారులకు 'శ్రవణ'నందకరం
- తితిదే ప్రాజెక్టుల్లో మణిహారం

ఎదురుగా ఏడుకొండలు.. ప్రాతఃకాలానే వీనులవిందుగా వినిపించే కోనేటిరాయుని సుప్రభాతం.. మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చే ఉల్లాస వాతావరణం.. వెరసి ఆధ్యాత్మిక ధామంలో ఉత్సాహభరిత ప్రదేశం.. అందరూ పట్టుమని నాలుగేళ్లు సైతం లేని చిన్నారులే.. తల్లి కొంగు పట్టుకుని తిరిగే ఆబాల గోపాలులే.. చూడముచ్చటైన ఆ చిన్నారులకు వచ్చిన కష్టం అంతాఇంతాకాదు.. అసలు వారిని చూస్తే 'అవునా.. నిజమా..' అని అనిపిస్తుందంటే ఆశ్చర్యం కలగకమానదు.. అలాంటి చిన్నారులను తమ కన్నబిడ్డల్లా చూసుకుంటారు..అక్కున చేర్చుకుని తల్లిలా ఆదరిస్తారు.. అడుగడుగునా వెన్నంటి నిలిచి మనోధైర్యాన్ని కల్పిస్తారు.. మేమున్నామనీ.. మీకేం కాదని.. అంటూ భరోసా ఇచ్చి అండగా నిలుస్తున్నారు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న శ్రవణం ప్రాజెక్టు మహిళా సిబ్బంది.. అత్యాధునిక పద్ధతుల్లో అందిస్తున్న శిక్షణతో అనతికాలంలోనే చిన్నారులు బుడిబుడి అడుగులకు తోడు.. గలగల మాట్లాడేస్తారు.. చెప్పేది సావధానంగా వింటారు.. సిబ్బంది నిర్విరామ కృషి.. ఇలా అందరికీ నేనున్నాననే భరోసా ఇస్తోంది తితిదే ప్రాజెక్టులకే మణిహారంగా నిలిచిన శ్రవణం ప్రాజెక్టు.



చిన్నారులను ఆటలాడిస్తూ



వినికిడి యంత్రాలతో చిన్నారులకు శిక్షణ

తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన ప్రాజెక్టుల్లో శ్రవణం ప్రాజెక్టుకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఇక్కడి సిబ్బంది అందిస్తోన్న నిరాటంక.. నిర్విరామ సేవలు అందిపుచ్చుకుని మాటలురాని వారు.. వినికిడిలోపం ఉన్న పిల్లలు త్వరితగతిన మాటలు నేర్చుకుని ముందుకు అడుగిడుతున్నారు. మాటలు రాని మూడేళ్ల వయసు లోపు చిన్నారులకు మాటలతో బాటు విద్యాబుద్ధులు నేర్పి భవిష్యతులో వారు సాధారణ పిల్లల్లా కొనసాగేందుకు తిరుపతిలో ఏర్పాటుచేసిన శ్రీ వేంకటేశ్వర శ్రవణం సంస్థ కృషి చేస్తోంది. వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఆధునిక పద్ధతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో భాషాభివృద్ధికి దోహదపడుతోంది. పిల్లలకు ఏడాది వయసులోపు వచ్చే వినికిడి లోపాలను గుర్తించి శిక్షణ ఇవ్వగలిగితే మూడునాలుగేళ్లు వచ్చేసమయానికి మాటలు నేర్పించడమే ఇక్కడి సిబ్బంది లక్ష్యం. 2006 డిసెంబరు 15న అప్పటి తితిదే ఈవో ఏపీవీఎన్ శర్మఆధ్వర్యంలో చెన్నైలోని బాల విద్యాలయ డైరెక్టర్ సరస్వతి నారాయణస్వామి సహకారంతో తిరుపతిలో శ్రవణం సంస్థ ప్రారంభమైంది. అప్పట్లోనే 15మంది చిన్నారులకు 31 మంది ఉపాధ్యాయులను శిక్షణ నిమిత్తం నియమించారు. 11 సంవత్సరాలు పాటు ఎందరో చిన్నారులకు చక్కటి భవితను అందించి.. నేటికి 175 మంది చిన్నారులతో 31మంది ఉపాధ్యాయులతో విజయవంతంగా నడుస్తోంది సంస్థ.

శిశువులకూ సేవలు..

పిల్లలకు 0-3సంవత్సరాల లోపు వయసు ఉండాలి. ఏడాది పొడవునా శ్రవణంలో ఉచితంగా ప్రవేశాలు పొందవచ్చు. అప్పుడే పుట్టిన శిశువును కూడా చేర్చుకుంటారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో నేరుగా తిరుపతి పాత ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వర శ్రీవణం సంస్థను సంప్రదించాలి. అదేవిధంగా 0877-2264290, 2264644, 2264443 ద్వారా సమాచారాన్ని తెలుసుకోవచ్చు. తల్లిదండ్రులు తమ కుటుంబ ఫోటో, ఆధార్ కార్డు, చిరునామా గుర్తింపు కార్డులను తీసుకురావాలి.

ప్రత్యేక దృష్టి..

తితిదే ముఖ్యవైద్యాధికారిగా డాక్టర్ నాగేశ్వరరావు బాధ్యతలు తీసుకున్న తరువాత శ్రవణంపై ప్రత్యేక దృష్టిసారించారు. శ్రవణం అందిస్తోన్న నిర్విరామ సేవలు, అక్కడ శిక్షణ పొందిన చిన్నారుల వివరాలను సిద్ధం చేసుకుని జిల్లాస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా విస్తృత ప్రాచుర్యం కల్పించాలని తలచారు. బ్రహ్మోత్సవాలు, ఉత్సవాలు, మెడికల్ క్యాంపులు, ఇలా తితిదే నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో ప్రజలకు తెలియజేయడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. గతంలో ఉన్న తితిదే ముఖ్యవైద్యాధికారులు రెండు తెలుగు రాష్ట్రాల్లో 244 మంది చిన్నారులకు వినికిడి లోపాన్ని సరిచేసి సాధారణ విద్యార్థుల్లా తీర్చిదిద్దారు. ఇప్పటికీ వారి తల్లిదండ్రుల ద్వారా ఎందరో ఇక్కడ సేవల కోసం తరలివచ్చారు. ప్రజాదరణను గుర్తించిన అలనాటి తితిదే ఈవో డాక్టర్ సాంబశివరావు, ముఖ్యవైద్యాధికారి డాక్టర్ వికాస్ సహకారంతో 2016 జూన్ 1న విశాఖపట్నంలో ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ 30మంది చిన్నారులకు శిక్షణ అందిస్తున్నారు.

తితిదే అందిస్తున్న సౌకర్యాలు

చిన్నారులకు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి వినికిడి సామర్థ్యాన్ని నిర్ధరిస్తారు. రెండు చెవులకు తగిన వినికిడి యంత్రాలను అమర్చుతారు. డిప్లొమా ఇన్ టీచింగ్ యంగ్ హియరింగ్ ఇంపేర్డ్(డీటీవైహెచ్ఐ) అనే ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ఆయా చిన్నారుల బాగోగులను దగ్గరుండి చూస్తున్నారు. డెవలప్‌మెంట్ ఆఫ్ హియరింగ్ వాయిస్ అండ్ నేచురల్ ఇంటిగ్రేషన్(డీహెచ్‌వీఏఎన్ఐ) అనే ప్రత్యేక బోధనా పద్ధతి ద్వారా శిక్షణ ఇస్తారు.



మాటలతో విద్యాభోదన చేస్తున్న దృశ్యం

వసతి గృహం ఏర్పాటు

సుదూర ప్రాంతాల చిన్నారులతో వచ్చే వారి కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండ చూడటమే తితిదే బాధ్యత. ఇందుకోసం తిరుపతి కేంద్రంలోనే బిడ్డకు, తల్లి/సంరక్షకురాలికి వసతి, భోజనం, వైద్యసౌకర్యాలు కల్పిస్తారు. చదువురాని తల్లులకు చదువు నేర్పుతారు. ఒక్కో తరగతి గదిలో గరిష్ఠంగా నలుగురు విద్యార్థులకు మాత్రమే బోధిస్తారు. విద్యాబోధన విభిన్న పద్ధతుల్లో సాగుతుంది. వివిధ రకాల గుర్తులు, బొమ్మలు వారిముందుంచి అవి గుర్తుపట్టి చెప్పేలా శిక్షణ ఇస్తారు. ఇక్కడి గదులన్నీ పలురకాల పండ్లు, ఫలాలు, జంతువులు, పుష్పాలు.. ఇలా అన్నిటితో అలరారుతున్నాయి. అవసరాన్ని బట్టి ఒక్కో విద్యార్థికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తారు. వీటితోబాటు అందరి పిల్లల తరహాలో పండుగ రోజుల్లో వేడుకలు నిర్వహిస్తారు. గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవాలు, ప్రముఖుల పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు వారి వేషాలు వేసి ఆనందిపజేస్తారు.

శ్రవణం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు



వినికిడి లోపం ఉన్న చిన్నారులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు శ్రవణం కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు శ్రవణం ప్రత్యేకతలను వివరించనున్నాం. ఏడాది పొడవునా చిన్నారుల సౌకర్యార్థం ప్రవేశాలు ఉంటాయి. చిన్నారులకు చక్కటి భవితను అందించడమే లక్ష్యం.

- డాక్టర్ నాగేశ్వరరావు, తితిదే ముఖ్యవైద్యాధికారి

ఎఫ్‌ఐఆర్ ఉపసంహరించకుంటే విధుల బహిష్కరణ

రెవెన్యూ సంఘం

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లాలోని నాగలాపురం తహసీల్దారు రేణుకపై ఎస్సై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షుడు విజయసింహారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నరసింహులు నాయుడు, సంఘాల నేతలు చెప్పారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విజయసింహారెడ్డి మాట్లాడుతూ.. ఆర్ఓఆర్ మ్యుటేషన్‌కు సంబంధించి ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సై మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అయిన తహసీల్దారుపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఆర్ఓఆర్‌లో ఏవైన తప్పులు జరిగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు వస్తే డీజీపీ ఇచ్చిన మెమో ప్రకారం సమగ్రంగా విచారించి 154సీఆర్‌పీసీ ప్రకారం విచారనార్హమా కాదా అని సరి చూడాలన్నారు. ఎస్సై ఈ నిబంధనలను పట్టించుకోకుండా తహసీల్దారుపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడానికి ఏపీఆర్ఎస్ఏ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. సత్వరం తహసీల్దారుపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగులు విధులు బహిష్కరిస్తామన్నారు. 2016లోనూ ఎస్సై ఇదే తరహాలో ప్రవర్తించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఎస్సైపై జిల్లా ఎస్పీ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుతో చర్చించి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామన్నారు. అనంతరం ఉద్యోగులు జిల్లా సచివాలయంలో జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీషను కలిసి విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో జిల్లా సచివాలయ డివిజన్ అధ్యక్షుడు పార్థసారధి, ప్రధాన కార్యదర్శి హేమాద్రిరాజు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



జిల్లా సచివాలయంలో మాట్లాడుతున్న రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయసింహారెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు

గుంతలు పూడ్చేందుకు రోడ్డు అంబులెన్సులు

పీఆర్ చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వరావు

చిత్తూరు(జిల్లాపరిషత్), న్యూస్‌టుడే : రోగులను ఆదుకునేందుకు 108 వాహనంలా.. రహదారుల బాగు కోసం రోడ్డు అంబులెన్సులను వినియోగిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వరావు పేర్కొన్నారు. జిల్లాలోని పంచాయతీరాజ్ రహదారులపై ఇకపై గుంతలు కన్పించరాదని అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నగరంలో పంచాయతీరాజ్ ఈఈలు, డీఈఈలతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. గుంతలు పూడ్చటానికి జిల్లాకు అంబులెన్సులు వచ్చేశాయని చెప్పారు. వీటి ద్వారా మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఈ పనులు చేపట్టనున్నారు. టెండర్ల ప్రక్రియ ముగిసింది, ఇక పనులు చేపట్టడానికి సన్నద్ధం కావాలని సూచించారు. తొలుత ప్రతి నియోజకవర్గంలోని ఓ మండలాన్ని ఎంపిక చేశాం, వీటిల్లో 134 తారు రోడ్లను గుర్తించాం, వాటిని మరమ్మతులు చేపట్టడానికి రూ. 4.10కోట్లు విడుదల చేశామన్నారు. వాటి పరిధిలోని గుంతల రహదారులను బాగు చేస్తున్నారని చెప్పారు. ఇక మిగిలిన 52 మండలాల్లోని 455 రోడ్లపై గుంతలను పూడ్చడానికి రూ. 11.72కోట్లు నిధులు మంజూరు చేశామని తెలిపారు. వర్షాకాలంలో రహదారులు పాడైపోతుంటాయి వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రహదారులను మరమత్తులు చేపట్టడానికి నిధుల సమస్య లేదని స్పష్టం చేశారు. ఎస్సీ ఉప ప్రణాళిక నిధులు పుష్కలంగా ఉన్నాయి. వీటితో ఆ సెక్టార్లలో తారు రోడ్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కార్యచరణ రూపుదిద్దుకుందని తెలిపారు. డిసెంబరు కెల్లా లక్ష్యాన్ని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులతో సమీక్షా సమావేశానంతరం జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తవణంపల్లె మండలం కొండ్రాజుకాల్వ అంగన్‌వాడీ భవనం, మత్యం దళితవాడ సీసీ రోడ్డు, వి.కోట మండలం కృష్ణాపురం సీసీ రోడ్డు, రామకుప్పం మండలం సెల్దిగాని పల్లె గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఆయనతో పాటు చిత్తూరు ఈఈ నెథానియల్, డీఈలు, ఏఈలు, జేఈఈలు ఉన్నారు.



పంచాయతీరాజ్ ఇంజినీర్లతో సమీక్షిస్తున్న సీఈ వెంకటేశ్వరరావు

పాడి ఆవు మృతి

✷ వారం రోజుల వ్యవధిలో మూడు ఆవుల మృతి ✷ నష్టపోయిన రైతులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని నందిశెట్టివీధిలో నివాసముంటున్న రైతు ఎస్.సాలర్‌కు చెందిన పాడి ఆవు అనారోగ్య కారణంగా మృతి చెందింది. దీంతో కుటుంబం జీవనాధారం కోల్పోయింది. సుమారు రూ. 70వేలు నష్టపోయినట్లు రైతు సోమవారం విలేకరులకు తెలిపారు. ఇటీవల కాలంలో పాశంవీధికి చెందిన పాడి ఆవు మృతితో రైతు కిట్టన్న రూ. 60వేలు నష్టపోయారు. ఇదే ప్రాంతానికి చెందిన మరో ఆవు అనారోగ్యంతో మృతి చెందడంతో రైతు శ్రీనివాసులు రూ. 60వేలు కోల్పోయాడు. బి.కొత్తకోట పరిసర ప్రాంతాల్లో పాడి పరిశ్రమపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రస్తుత సీజన్లో పాడి ఆవులకు రోగాలు ప్రబలుతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పశువైద్యశాఖ అధికారులు స్పందించి వ్యాధుల నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని కర్షకులు కోరుతున్నారు.

నగరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



గుర్తుతెలియని మృతుడు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం వెలుగుచూసింది. ఈస్ట్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాలమేరకు.. స్థానిక నగరపాలక కార్యాలయం, మీసేవ కేంద్రం మధ్యలోని ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని సుమారు 50 సంవత్సరాల వ్యక్తి మృతిచెందాడు. వ్యక్తి మృతిపై స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడు సమీపంలోని మార్కెట్‌లో కూలీగా పనిచేస్తుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు. వ్యక్తి మృతిపై కేసును నమోదు చేశారు.

హార్సిలీహిల్స్ అటవీ టెండరు ఖరారు

రూ.6.07లక్షలకు దక్కించుకున్న గుత్తేదారు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో అటవీశాఖ ప్రాంగణంలో ప్రవేశానికి రుసుం వసూలు ఒప్పందాన్ని ఖరారు చేయటానికి బుధవారం చిత్తూరులో టెండర్లను నిర్వహించారు. జిల్లా అటవీశాఖ కార్యాలయంలో నిర్వహించిన ఈ టెండర్లకు అయిదుగురు గుత్తేదారులు పోటీ పడ్డారు. చివరికి ఇద్దరు మాత్రమే నగదు డిపాజిట్లను చెల్లించి టెండర్లను వేశారు. ఇందులో గరిష్ఠంగా రూ. 6,07,500కు చిత్తూరుకు చెందిన గుత్తేదారు టెండరును వేశారు. మరో గుత్తేదారు ఇంతకన్నా రూ. 1000 తక్కువకు ధరను కోట్ చేశారు. దీంతో చిత్తూరు గుత్తేదారునికి ప్రవేశ రుసుం వసూలు చేసే హక్కును దఖలు పర్చనున్నట్లు మదనపల్లె అటవీశాఖ క్షేత్రాధికారి ఈశ్వరయ్య తెలిపారు. అటవీ ప్రాంగణంలోకి ప్రవేశించే ఒక్కొక్క పర్యాటకుడి నుంచి రూ. 10చొప్పున వసూలు చేస్తారని తెలిపారు. సెప్టెంబరు ఒకటి నుంచి ఈ రుసుమును వసూలు చేసుకోవటానికి అనుమతిని ఇస్తున్నట్లు వివరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'దొండకాయ పల్లీ ఇగురు'** మీచేతి వంట **'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాప్సికం ఫ్రిట్టర్స్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: **హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో** గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) –** ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) –** జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్ –** పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి –** స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **మధుమేహం... ఆధునిక చికిత్సలు**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండె ఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **గోలీమార్**.



వేడుకల వేళ.. వెలుగుల కళ

లంబోదరుడి పండుగ.. నిధులు మెండుగ...

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.1.10 కోట్లతో బడ్జెట్‌ను తయారు చేసినట్లు ఆలయ అధికారులు వివరించారు. గత ఏడాది బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.80 లక్షలు కాగా ఈ ఏడు మరో రూ.25 లక్షలు అదనంగా బడ్జెట్‌ను కేటాయించినట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు.

లంబోదరా.. అర్ధనారీశ్వరులే అమ్మానాన్న

వరసిద్ధుడి వేడుక..

భక్తజనులకు కానుక..

25నుంచి వరసిద్ధుని బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆలయ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనార్థం వచ్చే ప్రతి భక్తునికి దివ్యదర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. వినాయకచవితి సందర్భంగా వేకువజామున 3 గంటలకు స్వామివారి దర్శనాన్ని ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ప్రముఖులకు ప్రత్యేక సమయాన్ని కేటాయించామన్నారు. ఇందులో భాగంగా ఉదయం 8 గంటల లోపు, సాయంత్రం 6 గంటలపై వారిని ప్రత్యేకంగా అనుమతిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 32 సీసీ కెమెరాలతో పాటు మరో 20 అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు తెలిపారు. వినాయకచవితి రోజున దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూలైన్లను అమర్చినట్లు వివరించారు. సమావేశంలో ఆలయ ఈఈ మురళీబాలకృష్ణ, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈవో పూర్ణచంద్రరావు

బావిలో వెలసిన కరిరాజ ఆకార
గిరితనయ ప్రియకుమారా
భక్తజనుల ప్రథమ దేవర
వక్రతుండ మహాకాయ
విఘ్నాలు బాపే వినాయక
జయహో.. జయహో...
శివపుత్ర.. భక్తమిత్ర..విజ్ఞాన నక్షత్ర!
జయహో... జయజయహో..
కోరినంతనే కొంగుబంగారం చేసే
గజగమనా.. బ్రహ్మోత్సవ ఆగమనా...
లంబోదరా.. శరణు.. శరణు..

-న్యూస్‌టుడే, కాణిపాకం

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారికి వార్షిక బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు శుక్రవారం నుంచి సెప్టెంబరు 14వ తేదీ వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సారి లక్షపైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు తెలిపారు. శుక్రవారం వినాయకచవితి, రాత్రి గ్రామోత్సవం. 26న ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంసవాహనం. 27న నెమలి, 28న మూషిక, 29న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి పెద్ద శేష వాహనం, 30న వృషభ, 31న గజ, సెప్టెంబరు 1వ తేదీన రథోత్సవం, 2న తిరుకల్యాణం, అశ్వవాహనం, 3న ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంత సేవలతో స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. సెప్టెంబరు 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 11 రోజులపాటు స్వామివారికి ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని ఈవో వివరించారు. ఇందులో భాగంగా 4న అధికార నంది వాహనం, 5న రావణబ్రహ్మ, 6న యాళి, 7న సూర్యప్రభ, 8న చంద్రప్రభ, 9న పుష్పపల్లకీ సేవ, 10న విమానోత్సవం, 11న కల్పవృక్ష వాహనం, 12న కామధేను, 13న పూలంగిసేవ, 14న తెప్పోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.



అగరంపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం





వందే వరలక్ష్మీ... అపురూపం ఆది దంపతులు

గణపతే.. ప్రణాళిక అధికారి

ఏంటి గణపతి దుర్భిణిలో చూస్తున్నారు అనుకుంటున్నారా.. ఎందుకంటే ఆయనే శ్రీకాళహస్తీశ్వరాలయ బృహత్తర ప్రణాళికకు అధికారిగా మారారు! వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని ఓటేరు కాల్వ వీధిలోని యువకులు ఈ దుర్భిణి వినాయకుడిని తయారు చేశారు. బృహత్తర ప్రణాళిక అమలైతే సువర్ణముఖి నది హంగులు, ఆలయం చుట్టూ సుందర దృశ్యాన్ని ఊహించి ఫొటోలతో చిత్రాన్ని తయారు చేశారు. ప్రణాళిక అమలులో కొలతలు తీసే అధికారిగా వినాయకస్వామిని రూపొందించారు. చవితి రోజున.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా.. మండపం పనులు వేగవంతంగా చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



మట్టిగణపతి.. అందుకో హారతి

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: పర్యావరణాన్ని, పచ్చటి ప్రకృతిని కాపాడేందుకు మట్టి గణపతి విగ్రహాలనే పూజలకు ఉపయోగించాలని స్ప్రింగ్‌డేల్ పబ్లిక్‌స్కూల్ అధినేత కె.ఎస్.వాసు సూచించారు. మంగళంలోని స్ప్రింగ్‌డేల్ పబ్లిక్‌స్కూల్లో బుధవారం మట్టితో తయారు చేసిన అష్ట వినాయకుల కొలువును ఏర్పాటు చేశారు. మయూరేశ్వరుడు, సిద్ధి వినాయకుడు, బల్లాలేశ్వరుడు, వరదవినాయకుడు, చింతామణి గణేషుడు, గరిజాత్ముడు, వేఘ్నేశ్వరుడు, మహాగణపతి రూపాల్లో అష్టవినాయకులతో విద్యార్థులు కొలువు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనూరాధగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఏవో చంద్రశేఖర్, పీఆర్వో సాంబశివారెడ్డి పాల్గొన్నారు.



తుమ్మలగుంట, తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఏడాదిలా ఈసారి సైతం నియోజకవర్గంలో మట్టి విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇంటింటికి ఇవ్వడానికి 70వేల విగ్రహాలు చేయిస్తున్నామని చెప్పారు. తుమ్మలగుంటలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తితిదే మాజీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, నగర వినాయక నిమజ్జన కమిటీ సామంచి శ్రీనివాస్, మాంగాటి గోపాల్‌రెడ్డి, వైకాపా ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు కేశవులు, తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు భాస్కర్‌రెడ్డి, చిత్రంలో నారాయణస్వామి, నిమజ్జన కమిటీ సభ్యులు

Junior Inter

STUDY PLAN

CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v = R$ 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** **SAQs:** 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం.మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముమ్ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏక కాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్గింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నేరవేరినట్లే.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యానాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

హాయ్! బుజ్జీ!!

చుకుచుకు కాదు... రయ్ రయ్!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు

– గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V	☐☐
2. గెలుపు	V	☐☐
3. ఖరీదు	V	☐☐
4. ఆశ్చర్యం	V	☐☐
5. పెళ్లి	V	☐☐
6. అమ్మకం	V	☐☐
7. నమ్మకం	V	☐☐
8. పద్ధతి	V	☐☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:


9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

సమన్వయంతోనే పథకాలు వేగవంతం

❖ ఇసుకపై 1100కు ఫోన్ చేయండి ❖ జిల్లాలో అధికంగా మలేరియా కేసులు ❖ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన అమరావతి నుంచి జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న, జేసీ పీఎస్ గిరీష, జేసీ-2 చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్ దండే చిత్తూరు నుంచి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అధిక ధరలకు ఇసుక విక్రయాలు జరిగితే 1100కు ఫిర్యాదు చేయాలని, ఈ అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని సమీక్షించారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పక్కాగృహాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఉద్యానవన పంటల వైపు రైతులు ఆసక్తి చూపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాలు త్వరితగతిన పూర్తి చేయించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్క కుటుంబం నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఇదే అంశాలపై జిల్లా పాలనాధికారి జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పాఠశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటించాలన్నారు. మీకోసం కార్యక్రమంలో వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా వేగంగా చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.



వీడియో సమావేశంలో పాల్గొన్న పాలనాధికారి ప్రద్యుమ్న, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్ దండే, జేసీ పీఎస్ గిరీష

ప్రజాసాధికార సర్వే నమోదు కేంద్రాలు

ప్రజాసాధికార సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు సత్వరం సర్వేలో తమ కుటుంబం సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేలో ఇప్పటివరకు వివరాలు నమోదు చేసుకోని వారికోసం ఈనెల 28, 29, 30వ తేదీల్లో నగరపాలక, పురపాలక, మండల కార్యాలయాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యాలయ పని దినాల్లో వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.



హుండీ ఆదాయ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ తదితరులు

ముక్కంటి హుండీ ఆదాయం రూ.71.67 లక్షలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి, అమ్మవార్లతోపాటు పరివారదేవతామూర్తుల హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కింపు చేశారు. హుండీల ద్వారా 71,67,787 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. 14 రోజులకు ఈ ఆదాయం వచ్చిందని, దీంతోపాటుగా స్వల్పంగా బంగారం, 294.750 కిలోల వెండి నిల్వలు వచ్చినట్లు వివరించారు. 129 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు తెలిపారు. లెక్కింపు సందర్భంగా ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు చంద్ర, గుర్రప్పశెట్టి తదితరులు లెక్కింపును పరిశీలించారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు

లారీ సహా ఎర్రచందనం స్వాధీనం

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: ఏపీ టాస్క్‌ఫోర్స్ తిరుపతి అధికారులు నిర్వహించిన దాడుల్లో లారీ సహా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అధికారుల కథనం మేరకు.. టాస్క్‌ఫోర్స్ ఏఆర్ఎస్సై బి.వి.ఎస్.ప్రసాద్‌కు అందిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున మంగళం సమీపంలోని హరిత కాలనీ వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దొంగలు ప్రవేశించినట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు కరకంబాడి బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలోకి ప్రవేశించారు. హరితకాలనీకి ఉత్తరం దిక్కున కిలోమీటరు దూరంలో లారీ నిలిపి ఉంచడాన్ని అధికారులు గుర్తించారు. వెంటనే టాస్క్‌ఫోర్స్ సిబ్బంది లారీని చుట్టుముట్టేందుకు ప్రయత్నించారు. ఇంతలో అధికారుల అలికిడి గుర్తించిన స్మగ్లర్లు అక్కడినుంచి పరారయ్యారు. లారీ వద్దకు చేరుకున్న అధికారులు 10కిలోల బరువున్న పది ఎర్రదుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఐజీ కాంతారావు అదనపు బలగాలను అడవిలోకి పంపి, స్మగ్లర్ల కోసం గాలింపు చేపట్టారు.



స్వాధీనం చేసుకున్న లారీ నుంచి ఎర్రచందనం దుంగలను దించుతున్న అధికారులు

మళ్లీ ఏమార్చే యత్నం..

ఎర్రచందనం అక్రమ రవాణా కోసం స్మగ్లర్లు మళ్లీ అధికారులను ఏమార్చే ప్రయత్నం చేశారు. మొన్న హెరిటేజ్ మిల్క్ వ్యాను పేరుతో నకిలీ వాహనాన్ని వినియోగించిన స్మగ్లర్లు.. ఇప్పుడు పెన్నా సిమెంట్ పేరును ఉపయోగించారు. పెన్నా సిమెంట్ కంపెనీ స్టిక్కర్లను లారీకి అంటించి, ఎర్రచందనం అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నించారు. లారీ నెంబర్‌ను కూడా ట్యాంపరింగ్ చేసి మోసం చేయాలని చూశారని డీఎస్పీ హరినాథబాబు అన్నారు. ఒకవేళ ఇక్కడినుంచి తప్పించుకుని ఉంటే పెన్నా సిమెంట్ లారీ ముసుగులో ఎర్రచందనం దుంగలు చెన్నైకు తరలిపోయేదని అన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏపీ, తమిళనాడు ఆర్టీసీ అధికారులు

ఏపీ, తమిళనాడు ఆర్టీసీ మధ్య ఒప్పందం

బ్రహ్మోత్సవాలకు 300అదనపు సర్వీసులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తమిళనాడు నుంచి తిరుమలకు నడపనున్న ప్రత్యేక అదనపు సర్వీసులకు సంబంధించి ఏపీ, తమిళనాడు ఆర్టీసీ అధికారుల మధ్య బుధవారం ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాల్లో ఏపీఎస్ ఆర్టీసీ నుంచి 150 సర్వీసులు, తమిళనాడు ఆర్టీసీ నుంచి మరో 150 సర్వీసులు అదనంగా బ్రహ్మోత్సవాల సమయంలో నడపాలని ఇరురాష్ట్రాల అధికారులు నిర్ణయించారు. తిరుపతి ఆర్ఎం కార్యాలయంలో రెండు రాష్ట్రాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. తమిళనాడు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కె.ముత్తుకరుప్పన్, వేలూరు జీఎం ఎన్. రమేష్, చెన్నై జీఎం పి.పొన్నుది, ధర్మపురి కమర్షియల్ డీఎం ఆర్.మహేంద్రన్ పాల్గొన్నారు. ఏపీ నుంచి తిరుపతి డివిజన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు, చిత్తూరు డివిజన్ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కృష్ణారావు, పుత్తూరు డిపో డీఎం ఎన్.వి.ప్రసాద్, మంగళం డిపో డీఎం నాగ సుబ్బారెడ్డి, తిరుపతి ప్రధాన డిపో డీఎం విశ్వనాథ్, తిరుపతి రీజియన్ ఛీఫ్ ఆఫీసర్ సీఎ మధు, పీఅండ్‌టీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించి పలు రూట్లను నిర్ణయించారు. ఈ సందర్భంగా తమిళనాడు ఆర్టీసీ ఎండీ కె.ముత్తుకరుప్పన్, తిరుపతి డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం 1996 జూన్ 29న జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 121, తమిళనాడు ప్రభుత్వం 1996 ఆగస్టు 13న జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 1111 ప్రకారం తాత్కాలిక ఒప్పందాలు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏపీఎస్ ఆర్టీసీ సమావేశం నిర్వహిస్తుందని.. ఆడికృత్తికకు తమిళనాడు ఆర్టీసీ సమావేశ పరుస్తుందన్నారు. వచ్చే నెలలో నిర్వహించే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ తిరుపతి నుంచి పుత్తూరు, కుప్పం, చిత్తూరు,శ్రీకాళహస్తి మీదుగా చెన్నై, కంచి, వేలూరు, హోసూరు, తిరువణ్ణామలై, క్రిష్ణగిరి ప్రాంతాలకు 150 సర్వీసులను నడపనున్నట్లు చెప్పారు. తమిళనాడు ఆర్టీసీ విల్లుపురం, కళ్లకుచ్చి, చెన్నై, వేలూరు, కాంచీపురం, సేలం, కోయంబత్తూరు, మదురై, ధర్మపురి తదితర 26రూట్లలో తిరుపతికి 150 సర్వీసులు అదనంగా నడుపనున్నట్లు తెలిపారు.



ఆర్టీసీ అల్ట్రా డీలక్స్ కొత్త బస్సులు

తిరుపతికి చేరిన కొత్త బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుపతి - తిరుమల మధ్య ఘాట్‌రోడ్డులో నడపనున్న ఆర్టీసీ కొత్త సర్వీసులు బుధవారం తిరుపతికి చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాలకు ఏటా ఆర్టీసీ యాజమాన్యం కొత్త బస్సులు తిరుపతికి కేటాయించడం ఆనవాయితీ. ఈ బ్రహ్మోత్సవాలకు నిత్యం తిరుపతి - తిరుమల మధ్య లక్ష నుంచి 1.2లక్షల మంది వరకు భక్తులు బస్సులలో ప్రయాణించే అవకాశం ఉంది. గరుడోత్సవం రోజు ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ తిరుపతికి 30 కొత్త బస్సులను కేటాయించింది. ఇందులో బుధవారం 15 అల్ట్రా డీలక్స్ సర్వీసులు తిరుపతి ప్రధాన, మంగళం డిపోలకు చేరుకోగా మరో 15కొత్త బస్సులు రావాల్సి ఉంది. 2016-17లో 270 సప్తగిరి బస్సులు తిరుపతి రీజియన్‌కు కేటాయించిన విషయం విదితమే. ఈ ఏడాది శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో శ్రీవారి భక్తులను తరలించేందుకు అటు సప్తగిరి, ఇటు అల్ట్రా డీలక్స్ కొత్త బస్సులు బారులు తీరనున్నాయి.

వ్యవసాయశాఖలో 'శంకర్‌దాదా'లను తొలగించాలి

☛ రోడ్డుపై కూరగాయలు విక్రయించిన విద్యార్థులు

☛ వివరాలు కోరిన జనసేన పార్టీ కార్యాలయం

తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: వ్యవసాయశాఖలో నకిలీ విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో వ్యవసాయాధికారులుగా ఉద్యోగాలు సాధించిన వారిని వెంటనే ఉద్యోగాల్లోంచి తొలగించాలని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో ఉద్యోగాల భర్తీలో భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) గుర్తింపు అవసరం లేదంటూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం వెనుక నకిలీ వ్యవసాయాధికారుల పాత్ర కీలకం అని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐసీఏఆర్ గుర్తింపులేని వ్యవసాయ కళాశాలలను ప్రోత్సహించేలా ఉన్న జీవో నెంబరు 64ను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థులు ఈ నెల నాలుగో తేదీ నుంచి తరగతులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం విద్యార్థులు తిరుపతి- చంద్రగిరి మార్గంలోని వ్యవసాయ కళాశాల ప్రవేశద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. చెవిలో పూలు పెట్టుకుని ప్రజలకు కూరగాయలు విక్రయిస్తూ తమ నిరసన తెలిపారు. జీవో నెంబరు 64అమలు చేస్తే ఐసీఏఆర్ గుర్తింపు ఉన్న వ్యవసాయ కళాశాలల విద్యార్థులు కూరగాయలు అమ్ముకోవడానికి తప్ప రైతులకు సాయం చేసేందుకు ఉపయోగపడరని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వ్యవసాయ రంగాన్ని కుంటుపడేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను అరికట్టాల్సిన అధికారులు నకిలీ వ్యవసాయ కళాశాలల ద్వారా ఉద్యోగంలో చేరితే దాని ప్రభావం రైతులపై ఉంటుందని.. తద్వారా రైతులను వ్యవసాయానికి దూరం చేయడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమాలకు విద్యార్థులు రషీద్, దినేష్, పూర్ణ, వాణి, రషీద్, పుష్పా, కుసుమ, యేగేష్, కావ్య, ధూన్నీ, కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కళాశాల ఎదుట కూరగాయలు విక్రయిస్తున్న విద్యార్థులు

సమస్యపై జనసేన పార్టీ ఆరా..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యార్థుల సమస్యకు సంబంధించిన సమాచారాన్ని జనసేన పార్టీ కార్యాలయం కోరడంతో జనసేన జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, సమ్వయకర్త కిరణ్‌రాయల్ బుధవారం శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వద్దకు చేరుకుని విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. వ్యవసాయ విద్యార్థుల దీక్షలకు మద్దతు పలికి శిబిరంలో బైఠాయించారు. విద్యార్థులు సిద్ధం చేసిన 110పేజీల సమగ్ర సమాచారాన్ని, నాలుగు ప్రతుల వినతి పత్రాన్ని విద్యార్థులు జనసేన పార్టీ నాయకులకు అందజేశారు. విద్యార్థుల సమస్యను గురువారం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కిరణ్ తెలిపారు. నాలుగైదు రోజుల్లో విద్యార్థుల ప్రతినిధులు.. పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు హరిశంకర్, పసుపులేటి సురేష్‌బాబు, సుధీర్ రాయల్, అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో పదోతరగతి విద్యార్థి మృతి

తవళం(నిమ్మనపల్లె), న్యూస్‌టుడే: మూడురోజులుగా జ్వరం, గొంతుకింద గడ్డలు వచ్చి పదోతరగతి విద్యార్థి మృతిచెందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. నిమ్మనపల్లె మండలం తవళం పంచాయతీ నల్లావారిపల్లెకు చెందిన యోగేంద్ర(15) స్థానిక జడ్పీఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. విద్యార్థికి మూడురోజులుగా జ్వరం సోకింది. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సల అనంతరం మదనపల్లె ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్నాడు. బుధవారం జ్వరం విపరీతం కావడం, గొంతుకింద గడ్డలు రావడంతో అకస్మాత్తుగా మృతిచెందినట్లు ఉపాధ్యాయులు వివరించారు.

వైద్యవిద్యార్థులు సేవాభావంతో మెలగాలి: డాక్టర్ సిపాయి

❖ కళాంజలి ఫ్యాషన్ షో రాక్స్.. అందమైన వస్త్రప్రదర్శ ❖ ఘనంగా ఎస్వీ వైద్యకళాశాల 'నవోటా ఫియస్టా-2017' ఫ్రెషర్స్‌డే సంబరాలు



ఫ్రెషర్స్‌డేను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: వైద్యవిద్యను సేవాభావంతో స్వీకరించడం ద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించే అవకాశం ఏర్పడుతుందని ఎపీఎం ఎస్ఐడీసీ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం 2017-18 బ్యాచ్ విద్యార్థులతో 'నవోటా ఫియస్టా-2017' ఫ్రెషర్స్‌డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, డాక్టర్ శ్రీహరిరావు జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం మాట్లాడుతూ.. సుదీర్ఘచరిత్ర కలిగిన ఎస్వీ వైద్యకళాశాల వంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడం వైద్యవిద్యార్థుల అదృష్టమన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. వైఫల్యాలు ఎదురయినా ఏమాత్రం కుంగిపోకుండా వాటిని అధిగమించే ప్రయత్నం చేయాలన్నారు. మరో ముఖ్యఅతిథి మెడికల్ కౌన్సెల్ పరిపాలన విభాగం ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ వైద్యవిద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వవికాసం, సైకోమోటివ్ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్వీ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి.రమణయ్య మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత నెలవైన ఎస్వీ వైద్యకళాశాలలో వైద్యవిద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రభుత్వ రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ప్రమాణాలను పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ ఎంబీబీఎస్ విద్యార్థులకు సిలబస్‌తో ఉన్న ట్యాబ్‌లను అందజేశారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వైద్యవిద్యార్థులు సద్వినియోగం చేసుకుని పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని పిలుపునిచ్చారు.



విభిన్న వస్త్రాలతో హొయలొలికిస్తున్న విద్యార్థులు



కళాంజలి వస్త్రాలు ధరించి ర్యాంపుపై నడుస్తున్న విద్యార్థులు

కళాంజలి ఫ్యాషన్ షో రాక్స్.. అందమైన వస్త్రాల్లో విద్యార్థులు

ఎస్వీ వైద్యకళాశాల ఫ్రెషర్స్‌డేను పురస్కరించుకుని కళాశాలలో నిర్వహించిన కళాంజలి ఫ్యాషన్ షో ఆహుతులను ఆకట్టుకుంది. సాంప్రదాయ, ఆధునిక వస్త్రాలలో విద్యార్థులు చేసిన ర్యాంప్‌వాక్ అదరహో అనిపించింది. సంప్రదాయ వస్త్రాలైన పంచెకట్టు, కంచిపట్టు చీరలో, ఆధునిక వస్త్రాలైన సూట్, గౌన్లతో విద్యార్థిని విద్యార్థులు ర్యాంప్‌వాక్ చేశారు. వీటితోబాటు పంజాబి డ్రస్సులు, పాశ్చాత్య వస్త్రాల్లో విద్యార్థులు హొయలొలికించారు. రంగు రంగుల వస్త్రాలను ధరించి వేదికపై చేసిన ర్యాంప్ వాక్ ఆహుతులకు కనువిందు చేసింది. నాణ్యమైన వస్త్రాలను ప్రజలకు అందుబాటులో తీసుకువస్తూ కళాంజలి అందిస్తున్న విభిన్న శ్రేణి వస్త్రాల ప్రదర్శనను ప్రజలు తిలకించారు. అంతకు ముందు వైద్య విద్యార్థినీవిద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సినిమా, భక్తి పాటలకు నృత్యాలు, నాటికల ద్వారా ఆహుతులను మరింత ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భవాని, రుయా డిప్యూటీ ఆర్ఎంవో మునిరత్నం, ఎస్వీ వైద్యకళాశాల డాక్టర్ జనార్థన్, డాక్టర్ రాజు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ కిరీటి, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

తట్టు, రుబెల్లా టీకాలు అందించండి

ఏపీవీవీపీ డిప్యూటీ కమిషనరు విజయలక్ష్మీ

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే : తట్టు.. రుబెల్లా వ్యాధి నివారణకు వైద్యాధికారులందరూ కృషి చేయాలి. అర్హులైన పిల్లలందరికీ ఎం.ఆర్ టీకాను అందించి.. జిల్లాలో టీకాల కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఏపీవీవీపీ డిప్యూటీ కమిషనరు విజయలక్ష్మీ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధిని నిర్లక్ష్యంగా చూడకూడదని, ఎం.ఆర్ టీకాను అర్హులైన పిల్లలందరికి విధిగా అందించాలని చెప్పారు. ఎం.ఆర్ టీకా పంపిణీలో మన జిల్లా 5వ స్థానంలో ఉండడం సంతోషకరమని తెలిపారు. ఆ స్థానం మొదటికి రావడానికి అందరూ కృషి చేయాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలపై ప్రభుత్వం గ్రేడింగ్‌లు నిర్వహించిందని.. అందులో 51 ప్రాంతాల సేవలకు ఏ గ్రేడు, 39 సేవలకు బి గ్రేడు, 12 సేవలకు సీ గ్రేడు వచ్చాయన్నారు. సీ గ్రేడు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రసవాలను పెంచి, మాతా, శిశు మరణాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి విజయగౌరీ, జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయాధికారిణి సరళమ్మ, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాస్, జబ్బార్ కో-ఆర్డినేటర్ సుదర్శన్, డెమో నిర్మల, పీహెచ్‌సీ వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీవీవీపీ డిప్యూటీ కమిషనరు విజయలక్ష్మీ

గ్రూప్-1 ప్రధాన పరీక్షకు 62.83శాతం హాజరు

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 ప్రధాన పరీక్షలో భాగంగా బుధవారం పేపర్-4 పరీక్ష నిర్వహించారు. తిరుపతిలోని రెండు పరీక్షా కేంద్రాల్లో 62.83శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. శ్రీ పద్మావతి జూనియర్ కళాశాల కేంద్రంలో 400మందికి గాను 266మంది హాజరయ్యారు. 134 మంది గైర్హాజరయ్యారు. ఎస్వీడబ్ల్యూ డిగ్రీ, పీజీ కళాశాలలో 431మందికి గాను 255 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 176మంది గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణను పరీక్ష సమన్వయకర్త, డీఆర్వో రజియా బేగం పర్యవేక్షించారు. ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అంతకుముందు తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో ఆమె పరిశీలించారు. జాగ్రత్తగా ప్రశ్నాపత్రాలను కేంద్రాలకు తరలించాలని సిబ్బందికి సూచించారు. మిగిలిన రెండు పేపర్లు ఈ నెల 26, 28తేదీల్లో జరగనున్నాయి.



ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలింపును పరిశీలిస్తున్న డీఆర్వో రజియా బేగం

ట్రంచ్‌లు పూర్తిచేస్తేనే డ్రిప్ పరికరాలు

ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సూక్ష్మసేద్యం లబ్ధిదారులకు సూక్ష్మసేద్యం ఏర్పాటు నిమిత్తం నెలాఖరులోగా ట్రంచ్(పైపుల ఏర్పాటుకు తవ్వకాలు)లు తీస్తేనే పరికరాలు సరఫరా చేస్తామని సూక్ష్మనీటిసాగు పథకం పథక సంచాలకులు విద్యాశంకర్ తెలిపారు. గత ఏడాదికి సంబంధించి 15 వేల హెక్టార్లలో డ్రిప్ పరికరాలు అమర్చాల్సి ఉందన్నారు. 700 హెక్టార్లకు డ్రిప్ పైపులు సరఫరా చేసినా.. ట్రంచ్ తీయనందున పరికరాలు అమర్చలేకపోతున్నామని చెప్పారు. గత ఏడాదికి సంబంధించిన లబ్ధిదారులు సత్వరమే ట్రంచ్‌లు తీసి సంబంధిత కంపెనీ, సూక్ష్మసేద్యం ఏరియా అధికారులకు సమాచారమిస్తే తక్షణమే పరికరాలు సరఫరా చేసి అమర్చడం జరుగుతుందన్నారు. జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న ఆదేశాల మేరకు ఈ నెలాఖరులోగా ట్రంచ్‌లు తీయకపోతే మంజూరు రద్దు చేస్తామన్నారు. బోరు ఎండిపోవడం కారణాలతో ట్రంచ్‌లు తీయలేని రైతులు తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.

కనులపండువగా శత చండీయాగం

✷ తరలివచ్చిన భక్తులు ✷ వేద ఘోషతో ప్రతిధ్వనించిన శిల్పారామం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షిస్తూ చేపట్టిన తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో శత చండీయాగం బుధవారం వేడుకగా ప్రారంభమైంది. తమిళనాడు తిరువణ్ణామలైకు చెందిన శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం ట్రస్టు వ్యవస్థాపకులు శివానందలహరి ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు చండీయాగం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు యాగశాలలో గోపూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధనం, ఋత్విగ్వరుణ, దీక్షాధారణ, పంచగంగా ప్రాశన, సర్వత్ భద్ర మంటపావాహన, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ తదితర విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4.30గంటల సమయంలో శత చండీయాగం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. దాదాపు 20మంది ఋత్విక్కుల వేద మంత్రోచ్చరణలతో శిల్పారామం మారుమోగింది. ఈ సందర్భంగా శివానందలహరి స్వామిజీ మాట్లాడుతూ తిరుపతిలో శత చండీయాగం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో కృష్ణా పుష్కరాల సమయంలో విజయవాడలో ఈ యాగాన్ని నిర్వహించామన్నారు. ఈ ఏడాది తిరుపతిలో రెండోసారి యాగాన్ని అయిదురోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. యాగంలో పాల్గొనే దంపతులకు ఉచిత ప్రవేశంతో బాటు పూజా సామగ్రిని తామే అందజేస్తామని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని కోరుతూ ఈ యాగం చేస్తున్నట్లు వివరించారు. యాగం వల్ల చండీదేవి అనుగ్రహం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లభిస్తుందన్నారు. తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు ఈ యాగాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం కోటప్పకొండ చిన్మయారణ్య ఆశ్రమానికి చెందిన శ్రీస్వామి నిర్మలానంద ఆధ్యాత్మిక ప్రసంగం ఆకట్టుకుంది. కార్యక్రమంలో శ్రీసాయి సుధా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేతలు డాక్టర్ సుకుమార్, డాక్టర్ సుధారాణి, మైలవరపు విజయకుమార్‌శర్మ, ప్రతాప్ కుమార్ శర్మ, నిర్వాహకులు మదన్‌మోహన్‌నాయుడు, సందీప్, ఆచార్య దేవరాజులు, శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అలంకరణలో అమ్మవారు



యాగం నిర్వహిస్తున్న దృశ్యం